టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1.

ఆంధ్రపత్రిక

Dept. of Information & Public Relations, Hyd.

"విశాఖ ఫ్లోర్ మిల్స్" వారి
స్వస్తి తెచ్చిన బ్రాండ్ - ఎల్లప్పుడు వాడండి
ఖైదా, రవ్వా, అర్రూట్ వుపయోగించండి
విశాఖ ఫ్లోర్ మిల్స్
GRAMS: FLOUR PHONES: DAILY 740 MILLS 372
ఓల్డ్ బీచ్ రోడ్, సూర్యారావుపేట, విశాఖపట్నం-2.

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 222
మంగళవారం 17-11-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు : 8 పైసలు

మరో 50 వేల టన్నుల బియ్యం కొనుగోలుకు పాక్‌తో బేరం

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన: వచ్చే 1 నుంచి ప్రైవేట్ వ్యాపారానికి స్వస్తి

విరివిగా ధాన్యం నిల్వచేయాలని సంకల్పం

న్యూఢిల్లీ, నవంబరు 16 :

పాకిస్తాన్‌నుంచి అదనంగా మరో 50 వేల టన్నుల బియ్యం కొనడానికి భారతప్రభుత్వం మంతనాలు సాగిస్తున్నట్లు నిన్న ఇచ్చట కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడిచేశారు. బర్మానుంచికూడా వచ్చే సంవత్సరం ఎక్కువ ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి కూడా ఆలోచనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

డిసెంబరు 1 నుంచి బియ్యం రవాణాపై కేంద్రప్రభుత్వపు కంట్రోలు అమలుజరుగుతుందని, ప్రైవేటు వ్యాపారమనేది వుండిదని ఆయన వివరించారు.

రాష్ట్రాలనుంచిమిగులుధాన్యాన్ని డిశంబరు 1నుంచి కేంద్రమే తీసుకుంటుందని, కేటాయింపులుచేస్తుందని, రవాణా ఏర్పాట్లు నిర్ణయిస్తుందని కూడా ఆయన వెల్లడించారు.

త్వరలోనే ఆహారపరిస్థితి బాగుపడుతుందన్న ధైర్యాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంలో వ్యక్తపరిచారు. ఆహారపరిస్థితిని తక్షణకాలపు 'ఎమర్జెన్సీ' చర్యలు అవసరమని, ఈ విషయంపై డిశంబరు 17న ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకువస్తుందన్న ఆయనఅన్నారు.

అత్యవసర సందర్భాలలో పరిస్థితి సడుర్కొనేందుకు వీలుగా ఆహారధాన్యాల 'బఫర్' నిల్వలను ఎక్కువ చేసే విషయమై కేంద్రప్రభుత్వ మాలోచిస్తున్నదని, రేపు ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకువస్తుందన్న ఆయనఅన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, డిశంబరు 1 వ తేదీనుండి బియ్యం రవాణాను కేంద్రప్రభుత్వము కంట్రోల్ చేస్తుందనీ, ప్రైవేటు వ్యాపారమంటూ వుండదని, అన్ని రాష్ట్రాలలోని మిగులు ఆహారధాన్యాలు కేంద్రప్రభుత్వానికి అప్పగించబడుతవని, దరిమిలా కేంద్రమే కేటాయింపులుచేసి ఆహారధాన్యాల రవాణాకు ఏర్పాటు చేస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వరదలు మొదలైన ప్రకృతి ప్రకోపాలు సంభవించినా, యీ ఏడది మొత్తంమీద దేశమంతటా పంట సుభిక్షంగానే వున్నదంటూ ఆయన యింకా ఇలా అన్నారు: "ఈ 'బఫర్' నిల్వలకు మనకు తగినంత వనరులున్నాయి. ప్రతి ఏటా ఎక్కువగా గిడ్డంగులు నిర్మిస్తున్నాము. అమెరికా, బర్మా, థాయ్‌లాండ్, కంబోడియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్' దేశాలనుండి బియ్యము, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాలనుండి గోధుమలు దిగుమతి చేసుకునేందుకు సంప్రతింపులు జరుగుతూ వున్నాయి.

అదనంగా 50 వేల టన్నుల బియ్యం పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకునేందుకు ఆ దేశంతో భారత్ సంప్రతింపులు జరుపుతున్నది. ఇదికాకుండా 50 వేల టన్నుల బియ్యం దిగుమతికి కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పాకిస్తాన్ నుండి 43 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకున్నాము. తక్కిన ఏడుమను డిశంబరులో సరఫరా చేయడము జరుగుతుంది. ఈ ఏడాది బర్మానుండి 1.5 లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకున్నాము. వచ్చే ఏడది యింకా ఎక్కువ దిగుమతి చేసుకోదలచాము.

ఈ నెల 1 నుండి 14 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు 532 వ్యాగనులలో 12,497 టన్నుల బియ్యం రవాణా చేయడమైనది., ఈనెల 14 నుండి 24 వ తేదీ వరకు 550 వ్యాగన్లలో మరో 12,508 టన్నుల బియ్యం రవాణా చేయడానికి కార్యక్రమం రూపొందించబడినది. ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు డిశంబరులో గోధుమ బియ్యం రవాణాలేనందుకు సంబంధించిన కార్యక్రమం రూపొందించబడుతున్నది. ఈ బియ్యము మిల్లర్లు, ఆయిలుమిల్లర్లు ముందే గుడౌన్లలో అందుబాటులో వుంచబడినది. కేరళకు బియ్యం రవాణాకు తామే కారకులమని ప్రతిపక్షాలు చెప్పుకోవడం ఆశ్చర్యకరంగా వుంది.

ఈ నెల 1 నుండి 14 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్‌నుండి మద్రాసుకు 260 వ్యాగనులలో 6000 టన్నుల బియ్యం రవాణా చేయడమైనది. ఈ నెలఖరుకు మరో 15500 టన్నుల బియ్యం రవాణా చేయడమవుతుంది.

కేరళకు నెలకు 65 వేల టన్నుల బియ్యం, 30 వేల టన్నుల గోధుమలు అవసరం. కేరళకు అవసరమయ్యే బియ్యంలో సగం ఆంధ్రనుండి లభిస్తాయని వారు ఆశిస్తున్నారు.

ఆయా రాష్ట్రాలలో లభ్యమయ్యే మిగులు ధాన్యాలెంతో రేపు ఢిల్లీలోజరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో మదింపువేయడం జరుగుతుంది. దేశం మొత్తంమీద పరిస్థితిని అవగతము చేసుకొని, అవసరమైన ప్రాంతాలకు ఒకపథకం ప్రకారము ఆహారధాన్యాలను పంపిణీ చేసేందుకు వీలుగా తమ తమ రాష్ట్రాలలో మిగులు ధాన్యాలు ఎంతో తెలుపవలసిందిగాను, ఆ మిగులు ధాన్యాలను కేంద్రప్రభుత్వానికి అప్పగించ వలసిందిగాను ముఖ్యమంత్రులను కోరడము జరుగుతుంది."

బియ్యం సరఫరావిషయంలో యిచ్చిన మాటను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ అసహాయ నైఖరిని అవలంబించిందంటూ కేంద్రప్రభుత్వ ప్రతినిధిచేసిన ప్రకటనను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటనను దృష్టిలోకి తీసుకొని శ్రీ సుబ్రహ్మణ్యం యిలా అన్నారు:

"ఆ ప్రతినిధి ఎవరో నాకు తెలియదు. తెలుసుకునేందుకు నివారిస్తున్నాను. ముఖ్యమైన యీ ఆహార సమస్యపై కేంద్రప్రభుత్వ ప్రతినిధినుండిగాని, ఏ రాష్ట్రప్రభుత్వమునుండిగాని పత్రికా ప్రకటన అనవసరము. ఈ సమస్యను సంప్రతింపులద్వారా చర్చించుకొని పరిష్కరించుకోవలసి వున్నది. కాని పత్రికా ప్రకటనలద్వారా మాత్రము కాదు."

మనిలానుండి ఢిల్లీకి తిరిగివచ్చిన వెంటనే 48 గంటలకాలంలో కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తమ శాఖాధికారులతో ప్రత్యేకవిమానంలోహుటాహుటినివెళ్లి దక్షిణాది రాష్ట్రాల రాజధాని నగరాలలో రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతోను, తత్సంబంధమైన అధికారులతో ఆహార పరిస్థితిని గురించి చర్చించారు.

బియ్యం రవాణాకు సంబంధించి రాగానే రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ వి. బలరామరెడ్డితోను, తదితర అధికారులతోను ఆంధ్రనుండి కేరళ, మద్రాసు రాష్ట్రాలకు బియ్యం ఎగుమతుల కార్యక్రమాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు జరిపారు. నిన్నరాత్రే ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో వారికి మంత్రి శ్రీ బలరామరెడ్డి, తదితర రాష్ట్రప్రభుత్వాధికారులు వీడ్కోలు చెప్పారు.

ఆహార పరిస్థితి త్వరలో మామూలుస్థితికి రాగలదని, గడ్డుపరిస్థితినుండి బయటపడగలమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆధునిక బియ్యంమిల్లు

హైదరాబాద్, నవంబరు 12 : పశ్చిమ గోదావరి కలెక్టరు శ్రీ పి. యల్. శివరాం రు 22 లక్షల ఖర్చుతో స్థాపించదలచిన ఆధునిక రైసుమిల్లుకొనము స్థలాలను పరిశీలించారు. ఈ మిల్లులో గంటకు 4 టన్నుల ధాన్యమును మరవట్టవచ్చు. ఇది ప్రభుత్వరంగములో వుంటుంది.

స్థానిక సహకార సమాఖ్య వారిలో స్వంత బియ్యం మరలో ఇంకా పని ప్రారంభము గాలేదు. పశ్చిమగోదావరి మార్కెటింగ్ ఫెడరేషన్ కంట్రాక్టుమీద ఒక బియ్యం మరను నడుపుతున్నారు. ఇప్పుడు అమర్చదలచిన ఆధునిక మిల్లు వచ్చే ఏడాది వేసవికుండి పని చేయవచ్చును.



కీ. శే. శ్రీ నెహ్రూ 75వ జన్మదిన సందర్భంలో ఆయన స్మారకార్థం ఆయన బొమ్మగల రూపాయి 50 పైసా నాణెమును ప్రధాని శ్రీ శాస్త్రి నవంబరు 14న విడుదలచేశారు. రెండు నాణెములను ఇందు నిమిత్తం శ్రీ శాస్త్రికి రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ భట్టాచార్య అందజేస్తున్నప్పటి చిత్రం.



పార్లమెంట్ శీతకాలసమావేశం

కీ॥ శే॥ దాసప్ప, అచ్చమాంబలకు జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 16 :

పార్లమెంటు శీతాకాలపు సమావేశం మొదటిరోజు-అనగా నేడు-ఉభయసభలు కీ॥ శే॥ శ్రీ దాసప్ప స్మారకార్థం వాయిదా పడినవి. రెండు నిముషాల సేపు సభ్యులు మౌనంగా నుంచున్నారు.

అంతకుముందు సభాపతి శ్రీ హుకుం సింగ్, రాజ్యసభ అధ్యక్షులు శ్రీ జకీర్ హుస్సేన్ శ్రీ దాసప్పను స్మరిస్తూ ఆయనకు జోహార్లర్పించారు. మంత్రికాకమునుపు అంచనాల సంఘం అధ్యక్షులుగా శ్రీ దాసప్ప ఎంతో సమర్థతతో వ్యవహరించారని ప్రశంసించారు. శ్రీమతి అచ్చమాంబ మృతికి లోక్‌సభ విచారం వెలిబుచ్చింది.

రాజ్యసభలో శ్రీ జకీర్ హుస్సేన్ మాట్లాడుతూ శ్రీ దాసప్ప చాలా అనుభవజ్ఞులని, పార్లమెంటరీ సంప్రదాయాలను సక్రమంగా అనుసరించి మెప్పును పొందారని అన్నారు. ఆయన మృతివల్ల దేశం ఒక సమర్థుడయిన సారిపాలకుని, ప్రముఖ పార్లమెంటరీవాదిని, కోల్పోయిందని చెప్పారు.

శ్రీ జి. రాజగోపాలన్, శ్రీ లలిత్‌మాధవ్ శర్మల మృతికి రాజ్యసభ సంతాపం వెల్లడించింది. శ్రీ జకీర్ హుస్సేన్ ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలన్ ఆకస్మికమృతి అందరికీ పిడుగుపాటులా తోచిందన్నారు. ఎప్పుడూ సరదాగాను, యువకులవలె హుషారుగానుండే ఆయన అందరి మంచిని మెప్పును పొందారని స్వసుఖాలను త్యజించి కఠినశ్రమ చేసే తత్వం గలవారని అటువంటివ్యక్తి అకాల మృత్యుమయిన ఈ సమయంలో మనమధ్య లేకపోవడం ఎంతయినా బాధాకరమని చెప్పారు. శ్రీ లలిత్‌మాధవ్‌శర్మ గౌరవనీయుడయిన రాజకీయ, సంఘసేవా కార్యకర్తగా వర్ణించారు. సభ్యులు రెండునిముషాలు మౌనం పాటించారు.

చర్చనీయాంశాలు

ప్రస్తుత సమావేశంలో భారత విదేశాంగ విధానం, చైనా అణ్వస్త్రశక్తి, ఆహారపరిస్థితి ముఖ్యంగా కేరళలో – ఒరిస్సాలో ఆందోళన ప్రముఖంగా చర్చకురాగలవని తెలుస్తున్నది.

పార్లమెంటు ప్రతిపక్షాలు నిన్న సమావేశమై ఈ సమస్యలను ఏదోరూపంలో ప్రస్తావనకు తేవాలని నిశ్చయించాయి.

కైరో బిందరాజ్యాల సభ, చైనా అణ్వస్త్ర పరీక్ష, శ్రీలంక భారతీయుల గురించి వివాదం, సహా వివిధ అంతర్జాతీయ సమస్యలపై ప్రధాని లేక విదేశాంగమంత్రి ఈ సమావేశంలో ఒక ప్రకటన చేయవచ్చు. ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ఒక ప్రకటన చేస్తారు.

ఉభయసభల ఎదుటనున్న బిల్లులు, ప్రవేశపెట్టబడనున్న బిల్లులు, గురించి పరిశీలనయే ప్రధానంగా అధికార వ్యవహారంగా పరిగణించబడుతున్నది. ఒరిస్సా పరిస్థితి దెబ్బతింటున్న తీరుపై ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించగలరని తెలుస్తున్నది. స్వతంత్ర పార్టీవారు ఒరిస్సా మంత్రులపై వచ్చిన ఆరోపణలపై వచ్చిన ఆరోపణల న్యాయవిచారణ జరగాలని కోరగలదని, సంయుక్త సోషలిస్టు వర్గం, కేంద్ర జోక్యాన్ని అర్థించగలదని తెలియవచ్చింది. ఆహారధాన్యాల విషయమై జారీకాబడిన ఆర్డినెన్సును స్వతంత్రపార్టీ తీవ్రంగా విరుస్తున్నది. కమ్యూనిస్టు సంయుక్త సోషలిస్టువర్గాలు దేశరక్షణనిబంధనల దుర్వినియోగాన్ని ఖండించగలవు.

పాక్ బృహత్ ప్రణాళిక

కరాచీ, నవంబరు 15; భారత్‌కు పాశ్చాత్యదేశాలు ఆయుధసహాయం చేస్తున్నందువల్ల ఏర్పడుతున్న పరిస్థితిని ఎదుర్కొనటానికి పాకిస్తాన్ ఒక 'బృహత్ ప్రణాళిక'ను తయారుచేసుకొనవలసి ఉన్నదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో తెలియజేశారు.

భారతవిదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ యిరుగు పొరుగు దేశాలన్నీ పర్యటించి పాకిస్తాన్ దర్శించనందుకు ఆయన విమర్శించారు.

అలాంటి ప్రణాళికను రూపొందించాలంటే, పాకిస్తాన్ తన ఆంగబలాన్ని, అర్థబలాన్ని సమీకరించుకొని, విశేషతక్కువ వ్యవధిలో సాధ్యమైనంతవరకు అత్యధికబలాన్ని సమకూర్చుకొనవలసి ఉన్నదని, రాత్రి యిక్కడ పత్రికావిలేఖరుల సమావేశంలో ఒక ప్రకటన జారీచేస్తూ విదేశాంగమంత్రి చెప్పారు.

దక్షిణ మండలంలో బియ్యం రవాణా

స్వేచ్ఛగా జరగాలని పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 15 : దేశంలో ఆహారపరిస్థితి గురించి, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యనిర్వాహక సంఘం నేడు చర్చించింది. స్వయంపోషకమైన ఆహారమండలాలను ఏర్పాటుచేయటం మంచిదని యీ సంఘంలో చాలామంది వ్యక్తంచేశారు.

దక్షిణమండలానికి సంబంధించినంతవరకు, ఆంధ్ర, మదరాసు, మైసూర్, కేరళ యీ నాలుగు రాష్ట్రాల్లోనల బియ్యం స్వేచ్ఛగా సరఫరా అయ్యేటట్లు ఉండాలని గూడా వీరు సూచించారు.

రాష్ట్ర ప్రాతిపదికపై యిప్పుడు జరుగుతున్న ఆహారధాన్యాల రవాణాతోపాటు, ఒక మండలంలో ధాన్యం స్వేచ్ఛగా రవాణా కావాలని చాలామంది సభ్యులుకోరారు.

రేషనింగ్ ప్రవేశపెట్టేవిషయమై భిన్నాభిప్రాయాలు ప్రకటించ బడ్డాయి.

ఈ సమావేశానికి ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అధ్యక్షత వహించారు.

మద్రాసులో బియ్యం కోట

2 లీటర్లకు పెంచే అవకాశం

మద్రాసు, నవంబర్ 16 : వారానికి ఒక వయోజనునికి 1 లీటరు బియ్యం చాలదని తమకు తెలుసునని, బియ్యం నిల్వపరిస్థితి మెరుగవగానే వయోజనునికి వారానికిచ్చే బియ్యం కోటాను 2 లీటర్లకు పెంచేస్థితిలో వుండగలమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు పత్రికావిలేఖరులకు చెప్పారు.

బియ్యం నిల్వపరిస్థితి అంత తృప్తికరంగా లేదని, కటుంబకార్డుల వర్తతిని బియ్యం పంపిణీ ప్రారంభంలో ఒక్కొక్క వయోజనునికి వారానికి ఒక్కలీటరు బియ్యం, 1 లీటరు గోధుమలు యివ్వ విశ్వయించామనీ, నిల్వల పరిస్థితి మెరుగు అవుతుందని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

సమితి బకాయిల సమస్య

పరిష్కారానికి నాల్గు చిన్నరాజ్యాల పథకం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 16 :

ఐక్యరాజ్యసమితిని ఆర్థిక సంక్షోభంనుంచి రక్షించేందుకు, రష్యాకు సమితిలో ఓటు హక్కుండా వుండేందుకు వీలుగా సమితిలోని నాల్గు చిన్నరాజ్యాల ప్రతినిధులు ఒక పథకాన్ని తయారు చేసినట్లు రూఢిగా తెలియవస్తున్నది.

సమితికి స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేందుకు వీలుగా ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, ఈ నిధికి రష్యాతోపాటు సమితిలోని అన్ని రాజ్యాలు విరాళాలు ఇస్తూవుండాలని ఈ నాల్గు చిన్నరాజ్యాలు వేసిన పథకం కోరుతున్నది.

సమితికి రష్యా 52.6 మిలియన్ల డాలర్లు బకాయిపడివుంది. కాంగోలోను, మధ్యప్రాచ్యంలోని సమితి పనులకు అయిన ఖర్చులను భరించడానికి రష్యా తిరస్కరించింది. ఈ చర్యలు శాస్త్రవిద్దమైనవి కాదు గనుక ఈ ఖర్చులలో వాటాను వంచుకోవలసిన అవసరంలేదని రష్యా వాదిస్తున్నది.

రష్యా గనుక ఈ బకాయిలలో కనీసం ఏ కొంత మొత్తాన్ని చెల్లించకపోయినా, సమితి ధర్మప్రణాళికలోని 18 వ అధికరణాన్ని అదేశం మీద ప్రయోగించి, సమితిలో అదేశానికి ఓటు హక్కులేకుండా చెయ్యాలని అమెరికా, ఇంకా ఇతర పాశ్చాత్యరాజ్యాలు వాదిస్తున్నాయి.

"ఏ రాజ్యమైనా సరే రెండు సంవత్సరాల విరాళాలకు సరిపడే మొత్తాన్ని సమితికి బకాయిపడివున్న పక్షంలో ఆ రాజ్యానికి సమితి సర్వప్రతినిధి సభలో ఓటింగు హక్కు లేకుండాపోతుంది" అని సమితి ధర్మప్రణాళికలోని ఈ 19 వ అధికరణం చెబుతున్నది.

ఇట్లా అయితే జనవరి 1 నుంచి ప్రాన్సుకు కూడా ఇది అనువర్తిస్తుంది.

ఇప్పుడు ఈ పరిష్కార పథకాన్ని వెనిజులా, నార్వే, లైబీరియా, అప్పర్‌వోల్టాలు కలిసి తయారుచేశాయి. దీనిని ఈ నాల్గురాజ్యాలు, నాల్గు అగ్రరాజ్యాలకు ప్రాన్సు, అమెరికా, బ్రిటన్, రష్యాలకు సమర్పించాలని యోచిస్తున్నాయి. ఈ నాల్గు అగ్రరాజ్యాలు దీనివట్ల సుముఖభావాన్ని ప్రకటించేదాకా, ఇందులోని వివరాలను అ నాల్గు చిన్న రాజ్యాలు ప్రకటించబోవచ్చునని తెలియవస్తున్నది. రష్యా, అమెరికాల మధ్య ఈ బకాయిల విషయంలో ముఖాముఖీ తగాదా తప్పిపోవాలి అంటే, ఈ పథకం డిశంబరు 1 కి ముందునుంచీ అమలులోకి రావాలని ఈ రాజ్యాలు భావిస్తున్నాయి.

ఈ చిన్న రాజ్యాల పథకాన్ని అమెరికా అంగీకరించవచ్చునని ఇచ్చటి పరిశీలకులు భావిస్తున్నారు. సమితి ధర్మప్రణాళికతో విరోధంగాలేని ఎటువంటి పరిష్కార మార్గాన్నయినాసరే అమెరికాఆమోదిస్తుందని ఆదేశం ప్రతినిధి శ్రీ ఎడ్లాయ్ స్టీవెన్‌సన్ మొన్న శుక్రవారంనాడు చెప్పివున్నారు.

ఈ సమస్య పరిష్కారం కావడానికి తాము కూడా నిర్మాణాత్మకమైన అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్లు రష్యా ప్రతినిధివర్గం ఈ నాల్గు చిన్న రాజ్యాల ప్రతినిధులలో ఒకరికి చెప్పివున్నారు. ఇట్లా అని రష్యా ప్రతినిధి డా. ఫెడెరెంకో ఈ నాల్గురాజ్యాల ప్రతినిధులలో ఒకరికి ఉత్తరం వ్రాసివున్నారు. అది శుక్రవారంనాడే వారికి అందజేయబడింది.

దేశంలో ఆహారక్లిష్టతను ఆంధ్రప్రదేశ్ ఎదుర్కోవాలి

అధికాహారోత్పత్తికి కృషిచేయాలని డా॥ రావ్ ఉద్బోధ: భవిష్యత్ పరిస్థితిని గూర్చి హెచ్చరిక

[స్వకీయ విలేఖరి] ఏలూరు, నవంబర్ 15

భారతదేశమంతటా ఆహారకొఱతను తీర్చగల శక్తి సంపదలు ఆంధ్రప్రదేశ్‌కున్నాయి. గనుక ముందుకాలంలో దేశంలో ఏర్పడగల ఆహార క్లిష్ట పరిస్థితులను సవాలుగాఎంచి ఆంధ్రరాష్ట్రం ఎదుర్కోవాలి, అని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డా॥ కె. ఎల్. రావు ఉద్బోధించారు.

గత మంగళవారం ఇక్కడ రోటరీక్లబ్‌లో శ్రీ జనార్దనరావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ, ఆహార సమస్య ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని, అది జాతీయ సమస్య అని డా. రావ్ అన్నారు. అంతా, ముఖ్యంగా కాంగ్రెసేతర పార్టీలవారు ఆహారవిషయంలో ఆందోళనలు జరుపడంనికిబదులు మన రైతులను అధికాహారోత్పత్తిని సాధించడానికి ప్రోత్సహించడములో తమ యావచ్ఛక్తి సామర్థ్యాలను వినియోగిస్తే దేశసేవ చేసినవారవుతారని కూడా ఆయన అన్నారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ వల్లిపులను సత్యనారాయణ మంత్రికి స్వాగతం చెప్పారు.

డా. రావు తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు: "మనదేశంలో జనాభా అంతకంతకు పెరుగుతోంది. రాగల 30 సంవత్సరాలో ఈ జనాభా 90 కోట్లకు పెరుగుతుందని, 10 ఏండ్లలో 60 కోట్లు కావచ్చునని విజ్ఞులు అంచనా వేస్తున్నారు. జనాభా పెరిగినా, పంటభూమి పెరగడానికవకాశంలేదు. ప్రస్తుతం మనదేశంలో సంవత్సరానికి 10 లక్షల చొప్పున జనాభా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 100 లక్షల టన్నుల ఆహారధాన్యాలు కొరతగా ఉన్నాయి. యిది దిగుమతిచేసికొంటున్నాం. 4 వ ప్రణాళికాంతానికి, ఈ కొరత 120 లక్షలటన్నులకు పెరుగుతుంది. ప్రస్తుతం దేశంలోని క్లిష్ట పరిస్థితికి వ్యాపారులు, దళారులు కారణమని చాలమంది భావిస్తున్నారు. వారు కొంతవరకూ కారణమైనప్పటికీ ప్రధానమైన కారణం కొరతయే. ఈ కొరతకూడా గోధుమలకన్నా బియ్యం విషయంలోనే హెచ్చు. ప్రపంచంలో బియ్యం పండించేదేశాలే కొద్ది; ఆదేశాలు కూడా చాలా పరిమితంగా బియ్యం పండిస్తున్నాయి. ప్రస్తుతం మనదేశం ఏవిధంగా కొరతపరిస్థితులలో ఉన్నదో 1970 నాటికి ఆవిధంగా ప్రపంచం అంతటా ఆహారధాన్యాల కొరత వచ్చే ప్రమాదం ఉంది. అప్పుడు మనం కొనదలచినా ఎక్కడా ఆహారధాన్యాలు దొరకవు.

మనదేశంలోకూడా బియ్యం కొరత ఏర్పాటుగా ఉన్నదో, జనాభా పెరుగుదలకూడా బియ్యం తినే ప్రజలలోనే హెచ్చుగా ఉన్నదిగ ఈ కొరతను ఎదుర్కోవాలంటే మనమే ఉత్పత్తిని అపిటికాయేడు అధికంచేస్తూ ఏటా కొత్తగా పెరిగే జనాభాకు ఆహారం పండించడమేకాకుండా, క్రమంగా ప్రస్తుతం ఉన్న కొరతకూడా భర్తీచేసుకోవాలి.

ఉత్పత్తి అధికం చేయడం దేశంలో అన్ని ప్రాంతాలకూ సాధ్యంకాదు. కొరత రాష్ట్రాలైన కేరళలో భూమి లేనందువలనా, ఆస్సాం రాష్ట్రంలో వరదలూ, అధిక వర్షాలవలనా, ఉత్పత్తిని ఎక్కువ చేయడానికు అవకాశాలు లేవు. పంజాబు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్ర రాష్ట్రాలలో మాత్రమే యిందుకవకాశాలు ఉన్నాయి : ఆంధ్రప్రదేశ్‌లో ఈ అవకాశాలు అనంతంగా వున్నాయి. పంటకనువైన భూమి, జలధారాలు, పండించడానికి కుతూహలం, సమర్థతకల రైతాంగం మనకు భగవంతుడు ప్రసాదించాడు. అపుడే మనం స్వయం సమృద్ధంగా ఉండడమేకాక ఇతరరాష్ట్రాలకు ఆహారం ఎగుమతిచేస్తున్నాం. అలాంటిది ఈ రాష్ట్రాలలోనే ఆహారం లేదని ఆందోళన సాగించేవారి వేమనాలో తెలియదు. ఏలూరులోను, విజయవాడలోనూ, తిండిగింజల కొరత అని ఆందోళన చేయడానికంటే హాస్యాస్పదమైన విషయం వేరేలేదు. అంతకన్నా ప్రతి ఆంధ్రుడూ మిగిలిన భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకొని, "మాకే ప్రాజెక్టు నిర్మించే అవకాశం యివ్వండి; యిన్ని లక్షలటన్నులు ఆ పాత ధాన్యాలు మీకువంపిస్తాం. ఆ ప్రాజెక్టు యివ్వండి. మరో యిన్ని లక్షల టన్నుల ఆహారం సరఫరాచేస్తాం. ఆహారం కొనుక్కోవలసి మరేం భయపడకండి." అని ఎలుగెత్తి చెప్పాలి. అనాడు దేశం మీ మాటను గౌరవిస్తుంది. ఇతరులకు మనం ఆహారం సరఫరా చేయగల్గుతున్నందుకు ప్రతి ఆంధ్రుడూ గర్వపడాలి. ఇంకా ఉత్పత్తి అధికంచేసి, ఎక్కువ ఎగుమతిచేసేందుకు ప్రయత్నించాలి."

శ్రీ ఎం. సీతారామయ్య వందనసమర్పణ చేశారు.

పెద్ద నగరాలలో రేషనింగు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో అనుకూల్యం

న్యూఢిల్లీ, నవంబరు 16 : కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిన్న దేశ ఆహార పరిస్థితినిగూర్చి సుదీర్ఘమైనచర్చను కావసాగించింది. ఆహారసమస్యపై ప్రభుత్వ విధానం గట్టిగా, దృఢంగా ఉండాలని ఈ సందర్భంలో చాలామంది వాదించారు.

పెద్ద పట్టణాలలో ఆవగా పదిలక్షల జనాభాకు పైబడివున్న ఏడు పెద్దనగరాలలోను రేషనింగును ప్రవేశపెట్టడానికి సభ్యులు దాదాపు మంది ఆనుకూల్యతను ప్రదర్శించారు. అయితే ఈ రేషనింగును ప్రవేశపెట్టేముందు అది సుస్థిరగా అమలుజరిగేందుకు తగినప్రాథమికపు లేర్పాట్లన్నీ పూర్తికావాలని సూచించారు.

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అమెరికాపై ప్రావ్దా ఆరోపణ

మాస్కో, నవంబరు 16 : జపాన్‌ను రాకెట్ స్థావరంగా మార్చాలని అమెరికా చూసుకున్నట్లు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ఆరోపించింది.

అమెరికా శక్తి జలాంతర్గాములు జపాను రేవులకు రావడంపై ఈ పత్రిక ఈ విధంగా వ్యాఖ్యానించింది.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ కార్తిక శు॥ త్రయోదశి 1964 సం॥ నవంబరు 17మంగళవారం మం॥ త్రయోదశి రా. 3-5; రేవతి వ. 1-17; వర్జ్యం లేదు.

శు॥ చతుర్దశి నవంబరు 18 బుధవారం బు॥ చతుర్దశి రా. 12-20; అశ్విని వ. 11-34; వర్జ్యం ఉ. 7-51 ల 9-20 శు॥ వర్జ్యం రా. 8-17 ల 9-44 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకుమిది
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ కార్తిక శు॥ త్రయోదశి
మంగళవారం

ఒరిస్సా స్థితి

ఒరిస్సాలో తిరిగి కల్లోలం ప్రారంభమైంది. విద్యార్థులు పునః సమ్మెప్రారంభించారు. ఇంతవరకు దాదాపు ఈ రాష్ట్రంలోని 13 జిల్లాల్లోను 10 జిల్లాలకు ఇది వ్యాపించింది. విద్యాసంస్థ లేమీ సరిగా పని చేయడంలేదు. ఇటీవల విద్యార్థులకు, ప్రభుత్వానికి కుదిరిన ఒప్పందం విఫలమై పోయిందనే ఇందువల్ల చెప్పవలసి వస్తున్నది. ఇందుకు బాధ్యులెవరో మాత్రం తెలియరావడంలేదు. కాని ఒరిస్సాలో ప్రభుత్వం మాత్రం దక్షతతో కొనసాగడం లేదని ఇందువల్ల తేలిపోతున్నది. శ్రీ బిజు పట్నాయక్‌నే జనం అల్లరి చేశారంటే ఈ పరిస్థితి ఎంత పరాకాష్ఠాయిని అందుకున్నదో తెలిసిపోతున్నది.

రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా, 144వ సెక్షను పరిపాలన సాగిస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి అరుదైన పరిస్థితులలో ఇట్టి పరిపాలన కుంతవ్య మనిపించుకుంటుంది; కాని, అదే శాంతి భద్రతల నిర్వహణకు ప్రధానమైన పట్టు గొమ్మ అయినట్లయితే, ఆ రాష్ట్రం ఏలుబడిలో ప్రభుత్వం అంటూ ఒకటి వుండికూడా వృథాలనే చెప్పవలసివుంటుంది.

ఒరిస్సాలో బిరేన్‌మిత్రా ప్రభుత్వం శాంతిభద్రతలను రక్షించలేని స్థితిలో పడిపోయింది. ఇంతకన్నా రాజ్యాంగ ధర్మ ప్రకారం జరగవలసి పరిపాలనకు మరొక విధమైన భంగపాటు ఏమి వుండిబోదు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ సింగ్‌దేవ్ రాష్ట్రంలో భయానక పరిపాలక తాండవిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. కాంగ్రెసువాది అయిన శ్రీ బినమలిపట్నాయక్ కూడా పరిస్థితి విషమంగానే వున్నదని భావిస్తున్నారు. ఇట్లా అని రాష్ట్రంలోని వారికేగాక బయటి వారికి కూడా అని పిస్తున్నది.

ఈ పరిస్థితులలో కేంద్రం కల్పించుకొని విధిగా ఏదో ఒకటి చేయవలసి వున్నది. ఇప్పుడు అధికారంలోవున్న ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లే కన్పిస్తుంది. ఒక విధంగా చూస్తే ఒరిస్సాలో విప్లవ పరిస్థితి ఏర్పడినట్లుకూడా గోచరిస్తుంది. ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పక్షము త్వరితగతిని సర్దుబాటు చేయని పక్షంలో, ఒరిస్సాలోని సంగతి సందర్భాలు మరీ విషమించి పోవచ్చు. ఈవిషమస్థితిచేయిదాటి పోకముందే, అక్కడ రాజకీయ

మైన అశాంతిని తొలగించి, శాంతి ఏర్పడేందుకు అనువైన వాతావరణాన్ని కేంద్రం కల్పించవలసివున్నది. అటువంటి పరిస్థితి ఏర్పడాలంటే, ముందు బిరేన్ మిత్రా ప్రభుత్వం పోవాలి.

అణ్వస్త్ర సమస్య

ప్రభుత్వానికి వదలివేయాలని శాస్త్రి హితవు

శికార్, నవంబర్ 15: అణ్వస్త్ర సమస్య గురించి ప్రజలు ఆందోళన చెందరాదని ఆ వ్యవహారం ప్రభుత్వానికే వదలివేయాలని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు విజ్ఞప్తిచేశారు.

ఇక్కడ, వరిసర గ్రామాలలోను జరిగిన పెక్కుసభలలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి చైనా అణ్వస్త్ర పరీక్షకు ప్రజలు ఖంగారు పడితే ప్రభుత్వాన్ని బలహీనపరచినట్లవుతుందని సూచించారు. భారత్‌ను బెదరగొట్టి లొంగదీసుకోవాలని మాడడమే చైనా లక్ష్యమని, అణ్వస్త్ర రంగంలో బ్రిటన్, అమెరికా, రష్యాలు చైనాను ఎంతో మించిపోయినవని చెప్పారు. అణ్వస్త్రాలు లేని 100 పైగా దేశాలు ఏక కంఠంతో వాటితో చైనా అణ్వస్త్రాన్ని ప్రయోగించలేదని నిష్ఠురించేశారు.

అణ్వస్త్రాలను తయారుచేయాలన్న నలహాలను త్రోసిపుచ్చుతూ ఇలా అన్నారు:

"అది మన చరిత్రకు, చిరకాలంగా వస్తున్నసంప్రదాయాలకు విరుద్ధం. శాంతియే మన లక్ష్యం. మహాత్ముడు, నెహ్రూ కూడా ఈ లక్ష్యసాధనకే జీవితాంతం కృషిచేశారు. యుద్ధానికి ముఖ్యంగా అణుయుద్ధానికి నేనూకూడా వ్యతిరేకినే. ఇందుకు 50 కోట్ల భారతీయుల సహకారం కావాలున్నది."

"మనది పేదదేశం. మన శక్తిసంపదలను అణ్వస్త్రనిర్మాణానికి వృథాచేయలేం. అసలు అణ్వస్త్రాలను నిషేధించాలి. చైనా అణ్వస్త్రంనుపో అందరిచేతులలోవున్న అణ్వస్త్రాలను ధ్వంసంచేయడమే మన ఆశయం కావాలి. మన ప్రాథమిక లక్ష్యం దేశ అర్థికాభివృద్ధి. గత 17 ఏండ్లలో ఉక్కు కర్మాగారాలు, నీటివనరులు, ఫ్యాక్టరీలు నిర్మించి దేశం కొంత అభివృద్ధి సాధించింది. అయినా ప్రతివారికీ కనీస దైనందినవసరాలు తీరాలంటే చేయవలసింది ఇంకా చాలా వున్నది. ఇందుకు నన్నే ప్రణాళికలో తగు శ్రద్ధవహించవలసిందిగా ప్రణాళికా సంఘాన్ని కోరివున్నాను."

శ్రీ శాస్త్రి నమ్మిగ్రామంలో 600 పడకలతో ఏర్పాటుయిన తయారిచికిత్సా కేంద్రానికి ప్రారంభోత్సవంచేశారు. స్వల్పమయిన బాధలకుకూడా బంగారుపడి ప్రజలు ఆస్పత్రులకు పరుగెత్తుకెళ్ళడాన్ని ఆయన విరసించారు. ఈ కేంద్రానికి తమ రాజభవనాన్ని పరిసరభూములను ఉచితంగా ఇచ్చిన రాజా కల్యాణ్‌సింగ్‌కు అభినందించారు.

కీ. శే. శ్రీ జమ్నాలాల్ బజాజ్ వ్యగ్రామం కాశీ-కా-బాస్‌వద్ద మహిళా విద్యా కేంద్రానికి శ్రీ శాస్త్రి శంకుస్థాపన గావించారు. బజాజ్ కుటుంబీకులను కలుసుకుని యోగక్షేమాలు విచారించారు.

పట్టణాల అభివృద్ధి

రాష్ట్రం 4 వ ప్రణాళికలో 45 కోట్లు కేటాయింపు

వరంగల్లు, నవంబరు 16: పట్టణాల అభివృద్ధికిగాను ఆంధ్రప్రదేశ్ చతుర్థ ప్రణాళికలో రు. 45 కోట్లు కేటాయిస్తుంది.

రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి విన్న ఇక్కడ పౌర సన్మానానికి జవాబుయిస్తూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. అభివృద్ధి పనులకు పెట్టుబడులను పెంచటానికి సాధ్యమైన ఆదాయ మార్గాలన్నిటినీ అన్వేషించాలని సూచించారు. పెరుగుతున్న నగరాలలో పన్నులవసూళ్లను పన్నులన్నదూపాన్ని మెరుగు పరచటంకూడా అవసరమేనని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఇంజనీరింగ్, వైద్య కళాశాలల విస్తరణకు రాష్ట్రప్రభుత్వం సాయపడుతుందని మంత్రి హామీ యిచ్చారు. వరంగల్లు ప్రజలచే ప్రారంభింపబడిన కాకతీయ వైద్య కళాశాలను చివరికి రాష్ట్రప్రభుత్వం తనచేతిలోకి తీసుకుంటుందని ఆయన తెల్పారు. నిజామాబాద్‌లో ప్రాంతీయ వైద్య కళాశాలను స్థాపించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

దేశంలోని ఆహార పరిస్థితివిగూర్చి ప్రస్తావించి ఆయన ఆహారసమస్యను జాతీయ స్థాయిలో చూడాలని, ప్రతి రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా భావించాలని నొక్కి వాంచారు. తేరళకు, దక్షిణంలోని ఇతరలోటు ప్రాంతాలకు ఆంధ్ర ఆహార ధాన్యాల సరఫరా విషయంలో తానుయిచ్చిన మాటను నిలబెట్టుకున్నదని ఆయన తెల్పారు.

నాగార్జున సాగర్, నీటివనరులు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన ఇతర భారీ ప్రాజెక్టులను కేంద్రం స్వీకరించగలదని ఆశిస్తున్నామని మంత్రితెల్పారు.

బస్సుక్రింద వృద్ధునిమృతి

మద్రాసు, నవం 16: పెరంబూర్‌లో మాధవరం హైరోడ్, రాఘవాచారీరోడ్ జంక్షన్‌లో 70 ఏండ్ల వృద్ధుని మీదుగా స్టేట్ ట్రాన్స్‌పోర్టు బస్సు పోయిన ఫలితంగా ఆ వృద్ధుడు అక్కడి కక్కడే మరణించాడు. ఆ వృద్ధుడు ఎవరయినదీ తెలియలేదు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

నెహ్రూ ఆదర్శాలతో అభివృద్ధికి కృషి

విద్యార్థులకు ఖుద్దూస్ హితవు

విజయవాడ, నవంబరు 14: నెహ్రూ చూపిన ఆదర్శాలలో దేశ అభివృద్ధికి ఉత్సాహంతోను, పట్టుదలతోను కృషి చేయవలసిందని నేటి మధ్యాహ్నం ఇక్కడ నెకండరీ పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. యం. ఎ. ఖుద్దూస్ విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ జయంతి సందర్భముగా పోలీసు పెరేడ్ మైదానములో జరిగిన ఉత్సవములో పట్టణములోని ఎనిమిది సెకండరీ పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వివిధ పాఠశాలలకు చెందిన యన్. సి. సి. బాలురు, బాలికలు ఈ సందర్భములో సమర్పించిన గౌరవ అభివందనాన్ని సబ్ కలెక్టర్ శ్రీ కె. చక్రవర్తి, పట్టణపోలీస్ అసిస్టెంట్ సూపరింటెండెంటు శ్రీ శరణ్యన్ తీసుకున్నారు.

పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. పెద్దిపాడు కృష్ణా జిల్లా, విద్యా శాఖాధికారి స్వాగతముచెప్పారు.

ఈ ఉత్సవానికి శ్రీ ఖుద్దూస్ అధ్యక్షత వహిస్తూ భావి భారతపౌరులైన నేటి బాలబాలికలకు నిశాలద్రష్టృత్వము అలవర్చడము ముఖ్యమన్నారు.

ఈ ఉత్సవములో పెకండరీ విద్యార్థులతోపాటు ఇతర పాఠశాలలవారుకూడా పాల్గొన్నారు. వివిధ పాఠశాలలనుంచి ప్రత్యేకముగా ఎంపికయిన శెండువేలమంది విద్యార్థులు, ఇరవై వినోద కార్యక్రమాలను నిర్వహించారు. వీరిలో అనేకమంది బాలికలుకూడా వున్నారు. నేలాది విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంతోవచ్చి ఈకార్యక్రమాలను తిలకించారు.

పెకండరీ పాఠశాల బాలురు (డ్రిల్లు, మాంటెస్సారీ స్కూలు బాలికలు కోలాటం బివిన్ హాజరయ్య గరల్స్ స్కూల్ బాలికలు కంజీరా, రైల్వేస్కూల్ బాలబాలికలు ఫ్లాగ్ డ్రిల్లు, ఏ. ఎస్. యం. గరల్స్ స్కూల్ విద్యార్థినులు వంగీతనృత్య ప్రదర్శనము, ఏ. ఎ. యం. హరిజన హైస్కూల్ బాలికలు పాటలతోకూడిన నాటకాలను మున్నగు కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమాలకు గుంటూరులోని వ్యాయామ విద్యా ప్రాంతీయ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. భాసింసాహెబ్ పర్యవేక్షించారు.

కానసనపల్లుడు శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ నెహ్రూ గుణగణాలను ఆలవరుకోవాలని అన్నారు.

శ్రీ వి. ఎ. యం. హరిజన హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. విశ్వేశ్వరరావు వందనసమర్పణచేశారు.

ఆంధ్రలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపించటానికి కృషి

కేంద్రంతో రాష్ట్రం మంతనాలు జరుపుతున్నట్టు చెన్నారెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 16:

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించే విషయమై రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో మంతనాలు సాగిస్తున్నదని ఆర్థికపరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నిన్న యిక్కడి తెలియచేశారు.

ఆయన ఇజనీర్లసంస్థ ఆంధ్రప్రదేశ్ వర్ధజాతీయఖనిజవిభాగంసంస్థ జాతీయఖనిజశాస్త్రవేత్తల దినం తాలూకు హైదరాబాదు విభాగం ఉత్సవాలకు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభంలో ఈ విభాగం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. వి. తంపాంకర్ మంత్రి, అతిథులకు స్వాగత మిచ్చారు.

పరిశ్రమల మంత్రి మాట్లాడుతూ కొత్తగూడెంలో 1,000 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే లక్ష్యాన్ని సాధించటానికి తాము ప్రయత్నిస్తున్నామని, ఈసందర్భంలో విదేశీ సహాయ సహకారాలను తెచ్చుకోవటానికి ప్రయత్నిస్తున్నామని తెల్పారు. థెర్మల్ కేంద్రాలు బొగ్గు ప్రాంతాల సమీపంలో ఏర్పాటు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.

విశాఖపట్నంలో ఉక్కు ఉత్పత్తికి అవసరమైన సాధన సంపత్తి లభ్యమవుతున్నది. కాబట్టి ఉక్కు ఫ్యాక్టరీస్థాపనకువిశాఖపట్నం అనువైన ప్రాంతమని ఆయన అన్నారు.

భారత ఖనిజసంస్థ చేస్తున్న సేవను ఉగ్గడిస్తూ ఆయన సంస్థ పరిశోధన కార్యకలాపాలకు అభివృద్ధికృషికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాయపడగలదని హామీ యిచ్చారు.

డాక్టర్ తంపాంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కుఫ్యాక్టరీని ఏర్పాటు చేయటానికి విశాఖపట్నం అనువైన ప్రాంతమని అన్నారు. ఈ ఫ్యాక్టరీ వినియోగానికి విశాఖపట్నం తైలశుద్ధి కర్మాగారానుండి గ్యాస్‌ను కూడా ఉత్పత్తి చేయవచ్చునని ఆయన చెప్పారు.

ప్రాంతీయ ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్‌లో మిశ్రమ ఉక్కు కర్మాగారం, ఫ్రౌంట్రి దుక్క ఇనుము కర్మాగారాలను నెలకొల్పే అవకాశాలుకూడా ఉన్నాయని ఆయన తెల్పారు.

చతుర్థ ప్రణాళికను రూపొందిస్తున్నప్పుడు రాష్ట్రప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణాత్మకమైన రీతిలో తన సహజనంపదలను వెలికితీసి, బొగ్గు, ముడి ఇనుము ఉత్పత్తిని పెంచటానికి ప్రాధాన్యం యివ్వాల్సి ఉన్నదని డాక్టర్ తంపాంకర్ సూచించారు.

కార్యదర్శి డాక్టర్ వి. చంద్రశేఖర్ వందన సమర్పణ కావించారు.

శాంతిదూత నెహ్రూ: వివిధదేశాలజోహార్లు

న్యూఢిల్లీ, నవంబర్ 14: శాంతి, అంతర్జాతీయ సహకారానికి సంబంధించిన ప్రపంచ మహాసభ సమావేశానికి హాజరైన 43 దేశాల ప్రతినిధులు శ్రీ నెహ్రూ స్మృతికి, విశ్వశాంతికి ఆయనచేసిన కృషికి శ్రద్ధాంజలి ఘటించారు.

సభ నెహ్రూ హాల్‌లో జరిగింది. దివాన్ చమన్‌లాల్ అధ్యక్షత వహించారు. ప్రతినిధులు శ్రీ నెహ్రూ స్మృతికి ఒక నిమిషం మౌనం పాటించారు. శ్రీ నెహ్రూ 'ప్రపంచంలో శాంతికోసం పోరాడిన మహనీయుడు', 'ఆఫ్రేషియా సంబంధ దేశాల సమైక్యతాభివృద్ధి సంస్థకు పిత' అని 18 దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు.

"నెహ్రూ మరణించలేదు. ఆయన ఎన్నటికీ మరణించరు. ఆయన శాశ్వతంగా జీవించే ఉంటారు" అని దివాన్ చమన్‌లాల్ అన్నారు.

ఈ ప్రపంచ మహాసభ శ్రీ నెహ్రూ పూనిక వల్లనే ఏర్పడిందని, గత డిశంబరులో ఇక్కడ అంతర్జాతీయ సహకారంపై జరిగిన ప్రపంచ సదస్సుకు శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారని ఆయన వక్కాణించారు.

ప్రభుత్వవిధానాల మార్పుకు వత్తిడి

ఎస్. బి. గిరి ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 13: ప్రస్తుతము ఏర్పడిన ఆర్థికసంబంధమైన అరిష్టాల విరుగుడులకు అనుసరిస్తున్న విధానాలను పూర్తిగా మార్చుకునేట్టు ప్రభుత్వముపై వత్తిడి తీసుకొనివలసివుందని హిందూ మజ్దూర్‌సభ నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి నేడు ఇక్కడ చెప్పారు.

'సోమయాజులునగర్' లో ప్రారంభమైన 12 వ హిందూమజ్దూర్‌సభ మహాసభ ప్రతినిధులకు ఆహ్వానసంఘం అధ్యక్షుడుగా స్వాగతమునివ్వుతూ నెహ్రూ యుగానంతరము ఇల్లాంటిసభ జరగడము ఇదే ప్రథమం అని శ్రీ గిరి అన్నారు.

శ్రీ గిరి ఇలా చెప్పారు: "భారతదేశ చరిత్రలో అతిక్లిష్టసమయంలో ఈ సమావేశం జరుగుతున్నది. రానున్న కొందినంవత్సరాలలో జరిగే సంఘటనలు భవిష్యత్ స్వరూపమును నిర్ణయించనున్నది. హిందూ మజ్దూర్‌సభ ప్రధానపాత్ర వహించవలసివుంటుంది. నెహ్రూ యుగములో ప్రజలకు, ప్రభుత్వాలకు సుస్థిరత ఏర్పడింది. కాని కార్మికులకు సంబంధించి సంతరనకు వివాదాలు మాత్రం మిగిశాయి. ప్రస్తుతపు ప్రభుత్వము మొగ్గు మితవాదమైన వుంది. బోనసుకమిషన్ నివేదికకు జరిగిన మార్పులు కార్మికులకు నష్టదాయకముగా వున్నాయి. ఈ సందర్భమున హిందూమజ్దూర్ సభ తన విధిని నిర్వహించవలసివుంది. కార్మికులలో పనైక్యతకోసము ప్రారంభమైన కృషిని కొనసాగించాలి. ఆపోరధరల విషయంలో అవసరమైతే ఇతర కార్మికసంఘాలతో కలిసి పనిచేయడానికి సభకు ఆక్షేపణలేదు

జీతాల హెచ్చింపుకోసమేగాక కార్మికులను విద్యావంతులుచేయడానికి సభ కృషిచేయాలి. 15 వంసత్సరాలుగా పంచవర్ష ప్రణాళికలు అమలుజరిగినా కార్మికులస్థితి ఏమీ మారలేదు. కొత్త ధనికవర్గము ఏర్పడింది. ప్రభుత్వము చేసిన ఖర్చు వృథా అయింది."

ఇటీవల 4 వేలమంది విద్యుచ్ఛక్తి కార్మికులు పి.డబ్ల్యుడి, వాటర్‌వర్క్సు కార్మికులు సమ్మెచేసిన సందర్భమున దేశరక్షణ నిబంధనల ప్రయోగము కేంద్ర కార్మికమంత్రి ఇచ్చిన హామీకి విరుద్ధంగా వుండదని శ్రీ గిరి అన్నారు.

ఖనిజాల అన్వేషణకు సాంద్ర కార్యక్రమం

ఉక్కుగనులశాఖ ఆలోచన: అమలుకు అమెరికా తోడ్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 14: దేశంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం చేకూర్చే ఉద్దేశంతో ఖనిజాల అన్వేషణ అభివృద్ధులకు సంబంధించి సాంద్ర కార్యక్రమాన్ని అమలుపరచడానికి కేంద్ర ఉక్కుగనులశాఖ ఆలోచిస్తున్నట్లు, అందు నిమిత్తం ఒక కార్యక్రమాన్ని సిద్ధంచేసినట్లు తెలియవస్తున్నది.

ఈ కార్యక్రమం నడిపించడానికి 2 కోట్ల రూపాయలదాకా అవుతుందని, విమానాల ద్వారా ఖనిజాల అన్వేషణకోసం సర్వే జరుగుతుందని అనుకుంటున్నారు.

ఈ కార్యక్రమం నిర్వహణకు అయ్యే ఖర్చులో విదేశీ ద్రవ్యపు సద్దును అమెరికా భరించడానికి అంగీకరించినట్లు, ఇందు నిమిత్తం 3.5 మిలియన్ డాలర్లు ఋణంగా ఇవ్వనున్నట్లు తెలియవస్తున్నది.

ఇనుముకాక ఇతర ఖనిజాల ఉనికిని గూర్చిన ఎరుక మనకు తక్కువగావుంది. అందువల్ల రాగి, జింకు, సీసము, తగరము, నికిలు, అల్యూమినియం మొదలైనవాటికోసం మనం ఇతరదేశాలమీద అధికంగా ఆధారపడవలసి వస్తున్నది.

1960-61లో ఈరకమైన ఖనిజాల దిగుమతికిగాను భారతదేశం 46.5 కోట్ల రూపాయలు విలువచేసే విదేశీ ద్రవ్యాన్ని ఖర్చుపెట్టింది. ఒక్క రాగికోసమే రు. 22 కోట్లు దాకా ఖర్చయింది. ఈ కారణంచేత ఇప్పుడు ఉక్కుగనులశాఖ ఈ ఖనిజాలలో కొన్ని ముఖ్యమైన ఖనిజాలకోసం అయినా అన్వేషణ జరిపించాలని ఆలోచన చేస్తున్నది.

ఈ అన్వేషణకు సంబంధించిన కార్యక్రమం వికసం అయిన తర్వాత, ఈ శాఖవారు దానిని ప్రణాళికా సంఘానికి, అర్థికమంత్రిత్వశాఖకు వారి ఆమోదంకోసం సమర్పిస్తారు.

అమెరికాలో విమాన ప్రమాదం

లాస్‌వేగాస్ (నెవాడా), నవంబరు 16: 28 మంది ప్రయాణికులలో ఒక విమానం గతరాత్రి ఇచ్చటకు సమీపంలో ప్రమాదం సంభవించింది.

బియ్యం పరిశోధన శిక్షణ కేంద్రాలు

మనిలా, నవంబర్ 14: బియ్యాన్ని ఉత్పత్తిచేయటంలో ప్రజలకు శిక్షణ యివ్వటానికి ఆసియా, దూరప్రాచ్యదేశాలలో బియ్యం పరిశోధన, శిక్షణాకేంద్రాలను ఏర్పాటుచేయవలసి ఉన్నదని ఫిలిప్పీన్స్ సిఫార్సుచేసింది.

ఆసియా, దూరప్రాచ్యదేశాల అధిపతి, వ్యవసాయసంస్థ నవ్వమ ప్రాంతీయసభ తాలూకు విస్తృతి సమావేశంలో మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ వ్యవసాయశాఖ డైరెక్టరు యూగెనిడ్ క్రుజ్ ఈ సిఫార్సుచేశారు.

మనిలాకు 30 మైళ్ళదూరంలో లాస్ బానోస్‌వద్ద ఏర్పాటుచేయబడిన అంతర్జాతీయ బియ్యం పరిశోధనసంస్థ విజయవంతంగా పనిచేస్తున్నట్లు, ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో దాదాపు 20 దేశాలవారు పాల్గొంటున్నారు. సభ నవంబరు 23 వ తేదీన సమాప్తమవుతుంది.

నీలగిరి ఆయుధాల ఫ్యాక్టరీకి వెండి షీల్డు

న్యూఢిల్లీ, నవంబరు 15: నీలగిరి కొండల్లో 'ఆరువంకాడు' వద్దఉన్న కోర్డైట్ ఫ్యాక్టరీ ఈ సంవత్సరం రక్షణ సామాగ్రి ఉత్పత్తి సంస్థలు అన్నింటికన్నా ఉత్తమంగా పనిచేసినందుకు వెండిషీల్డును సంపాదించుకున్నది.

ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ఈ ఏడాది రెట్టింపు అయినది.

ఈ షీల్డును ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీల డైరెక్టరేటు-జనరల్ ఏర్పాటు చేశారు.

షీల్డును అరువంకడులో రక్షణసామాగ్రి ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ వి. ఎం. ధామస్ ఫ్యాక్టరీకి ప్రదానం చేశారు. శ్రీ ధామస్ దక్షిణ భారత్‌లోని వివిధ రక్షణ సంస్థలను సందర్శించి మొన్నరాత్రి రాజధానిని చేరుకున్నారు.

బొంబాయి తెలుగు హైస్కూలు భవనాలకు ప్రారంభోత్సవం

మహారాష్ట్ర సహాయానికి బ్రహ్మానందరెడ్డి ప్రశంస

బొంబాయి, నవంబరు 15: బొంబాయి ఆంధ్ర విద్యామండలి వారు రు 2½ లక్షల ఖర్చుతో నిర్మించిన నూతనపాఠశాల భవనాలకు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నేడు ప్రారంభోత్సవం గావించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ భాషా అల్పసంఖ్యాకవర్గాల వారికి విద్యా సౌకర్యాలు కల్పించడం శ్రేయోరాజ్య లక్షణమని తెలిపారు. ఈ మండలికి మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారాలను అభినందించారు. ఆంధ్రప్రభుత్వం కూడా అల్పసంఖ్యాకులకు ఇట్టి విద్యా సౌకర్యాలనే కలిగిస్తోందన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి సంబంధాలు బాగా పెంపొందాలని చెప్పుతూ ఒక్క ఉపాధ్యాయులపైననే పిల్లల బాధ్యతను పూర్తిగా వదలివేయడం తప్పనని సూచించారు. విద్యావిషయంలో ముందుకు వెళ్లిన ఇతర రాష్ట్రాలతో సమానస్థాయికి రావడానికి ఆంధ్ర తీవ్రమయినకృషి సాగిస్తూ విజయం సాధిస్తోందని వివరించారు. గత రెండుమూడేండ్లలో 600 మాధ్యమిక పాఠశాలలు. 500 పెకండరీ పాఠశాలలు, ఆరు మహిళా కళాశాలలు పనో 16 కళాశాలలు స్థాపించబడినవని వెల్లడించారు.

శ్రీ నాయక్ మాట్లాడుతూ అర్హమయిన అన్ని విద్యాసంస్థలకు రాష్ట్రప్రభుత్వం తగు సహాయం చేస్తుందని హామీనిచ్చారు.

ప్రారంభంలో మండలి అధ్యక్షులు శ్రీ కె. రాజగోపాలస్వామి నివేదిక చదివారు. ఈ భవనానికి మొత్తం రు. 10 లక్షలు ఖర్చవుతుందని, నాలుగు దశలలో ఈ నాలుగంతస్తుల భవనం నిర్మాణం సాగుతుందని చెప్పారు. ప్రస్తుతం 700 మంది విద్యార్థులున్నారు. ఉత్తర బొంబాయిలోని వడాలావద్ద ఇది నిర్మింపబడింది.

ప్రధాని శ్రీ శాస్త్రి ఐర్లెండ్ సందర్శించే సూచన

డబ్లిన్, నవంబర్ 15; లండన్ పర్యటన సందర్భంలో ప్రధాని శ్రీ శాస్త్రి డబ్లిన్ సందర్శించే అవకాశం ఉన్నదని ఇక్కడ వూహాగానాలు చెలరేగుతున్నాయి.

శ్రీ శాస్త్రి డబ్లిన్‌లో కొద్ది గంటల సేపు గడపవచ్చు ననుకుంటున్నారు.

ఇటువంటి ఆలోచన ఉన్నట్టు తమకేమీ తెలియదని అధికార వర్గాలవారు తెల్పుతున్నారు. కాని ఆయనకు సుస్వాగతమే ననివారు అన్నారు.

త్వరలో అధ్యక్షుడు డివాలెరా, ప్రధాని శ్రీ లీ మాన్, విదేశాంగమంత్రి శ్రీ ఫ్రాంక్ ఎయికెన్ అధికార హోదాలో భారతదేశాన్ని సందర్శించనున్నారు. (నాఫెన్.

దినఫలం

17-11-1964 మంగళవారం

[శక సం॥ 1886 కార్తికమాసం 26]

మేషం:

(అశ్వి, భర, కృ 1 పా)

ఈదినం అన్ని వ్యవహారాల్లోను ఉదయం కంటె పాయంత్రం అనుకూలత లభిస్తుంది. ఉద్యోగరీత్యా చెయవలసిన ముఖ్యమైన విధ్యుక్తాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం పాయంత్రం బాగా ఉండకపోవచ్చును.

వృషభం:

(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2 పా)

ఈదినం ఉదయం బాగా ఉన్నా రానురాను అన్ని వ్యవహారాల్లోను చికాకులు కలుగగల సూచనలు ఉన్నాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ కృషికి అటంకాలు వస్తాయి. వృత్తిలో మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా వ్యయం పెరుగుతుంది. కృత్తికా నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

మిథునం:

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలు అమలు జరుపడానికి అనువైన అవకాశం లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. సహనముతో కూడిన వ్యవహారాలు కూడా సులభంగా లాభించవచ్చును. మృగశిర నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం:

(పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

రావలసిన డబ్బు సమయానికి అందక వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు కొన్ని మార్పులు రావచ్చును. వృత్తిలో మారిన పరిచయాలు లభిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం అంత బాగా ఉండకపోవచ్చును.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈదినం ఉదయం బాగా ఉండదు గాని తరువాత వృత్తి వ్యాపారాల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. సాంఘిక కార్యక్రమాల్లో బాధ్యత పెరుగుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం పాయంత్రం బాగా ఉండకపోవచ్చును.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2పా)

మీకు అంతగా సంబంధంలేని వ్యవహారాల్లో చిక్కుబడి పోవడంవల్ల వృత్తి వ్యాపారాల్లో శ్రద్ధ వహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగంలో అధికారులతో భే

ఆహారపరిస్థితి :

వర్తకులకు నచ్చచెప్పుతూ శిక్షించే మిశ్రమ విధానం

ప్రజాస్వామ్యంలో నియంత్రత్వ పద్ధతులకు తావు లేదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15 :

దేశంలో ఆహారపరిస్థితి క్లిష్టంఅవుతున్నదన్న భయానికి తావు లేదని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, నెహ్రూ 75 వ జయంతి సందర్భంగా నిన్న సాయంత్రం యిక్కడ ఏర్పాటుచేయబడిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు. వచ్చే 15 రోజుల్లో తగినంత బియ్యం మార్కెట్‌కు రాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ సంవత్సరం దేశంలో వరి పంట అద్భుతంగా పండిందనీ, గత సంవత్సరంతంటె యీ సంవత్సరం 10 లక్షల టన్నులు అధికంగా దిగుబాటు అవుతుందని ఆశిస్తున్నామనీ ప్రధాని చెప్పారు.

ఇంతకుముందు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగించినప్పుడు ఆహారసమస్యను ప్రస్తావించి ఆహారపరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు.

కేరళకు మొత్తం ఆహారధాన్యాలు సప్లయి చేయవలసిన బాధ్యత కేంద్రంమీద ఉన్నదంటూ, ప్రతి రోజూ 40-50 వాగన్లదాకా బియ్యం, కేరళకు తరలింపబడుతున్నాయన్నారు.

ఇటీవల ఉండగా సోమవారంనాడు ప్రారంభం అవుతున్న పార్లమెంటు శీతాకాలపు సమావేశం తొలిరోజున కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఆహారపరిస్థితి గురించి ఒక ప్రకటన చేస్తారు. తిరువేంద్రం, లదితర దక్షిణదేశాల్లో పర్యటనను త్వరత్వరగా ముగించుకొని ఆయన నేడు ఢిల్లీకి తిరిగి వస్తున్నారు.

అధిక లాభాలను ప్రభుత్వం యిక ఎంత మాత్రం అనుమతించదని నొక్కివక్కాణిస్తూ ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి యింకా యీ విధంగా తెలియజేశారు. "అధికధరలను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చెపుతున్నవారు ఒకవిషయం గుర్తించుకోవాలి. ప్రజాస్వామ్యంలో నియంత్రత్వ విధానాలను అనుసరించటం సాధ్యంకాదు. ఒకవైపు నచ్చచెప్పుతుంటూ అవసరమైనప్పుడు శిక్షించవలానికి వెనుదీయని ఒక మిశ్రమ విధానాన్ని అనుసరించవలసి ఉంటుంది."

రామలీలా మైదానంలో జరిగిన ఈ సభా వేదికమీద చిరునవ్వు చిందులాడుతున్న పెద్దపైజామా నెహ్రూ చిత్రపటం ఒక దానిని వేదికారు.

శ్రీ శాస్త్రి తమ ప్రసంగంలో, అంతర్జాతీయ, జాతీయ సమస్యలకు సంబంధించిన పెక్కు విషయాలను గురించి మాట్లాడాడు.

వచ్చే అయిదేళ్లు సమ్మెలు తగవు

దేశంలో పారిశ్రామిక శాంతిని వెల్లివిరియ, ఉత్పత్తిని పెంపొందించవలసిన అవసరాన్ని ఉద్ఘాటిస్తూ వచ్చే అయిదు సంవత్సరాల్లోనూ సమ్మెలు జరగనవే అశిస్తున్నానన్నారు.

కానాలనుకుంటే ప్రభుత్వం, అధిక లాభాలకు తావులేకుండా, కఠినచర్యలు అమలు జరిపి ప్రజలను పొడగట్టుగలదు. కాని యీ సందర్భంలో ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయటానికి మనమెంతో తపన పడుతున్నాము. అలాంటప్పుడు ఆ ప్రజాస్వామ్య భావం అణగారిపోకుండా మనము శ్రద్ధ వహించాలి.

ఆహారధాన్యాలను అక్రమంగా విలవచేసే వారిమీద, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం సాగించే వారిమీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై దేశం పలుమూలలనుంచి రకరకాల అభిప్రాయాలు వినవస్తున్నాయి. ఈ చర్యలు బాగా పటిష్టతనివ్వనికొందరు చెపుతుండగా, ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని కొందరంటున్నారు.

"కొద్ది రోజులక్రిందట కొందరు సర్కులు వాళ్ళకు లేఖలు వ్రాస్తూ," వేసవారు ఎప్పుడు వివాలని' కోరారు. వేసు తీసుకుంటున్న చర్యలు దాష్టీకమైనవిగా ఉన్నాయని, అవసరమైయరాదని వారు వ్రాశారు.'

"నేను వారికి ఒకమాట చెప్పుతున్నాను. పరిస్థితిదారికి వస్తుందేమోనని పాలకాలం వేచిఉంటాను. అవతల ఒక చెంపవర్తకులు, ధరలు విపరీతంగా పెంచి అధిక లాభాలు గుంజాలనుకున్న ఫలితంగా జన సామాన్యం అల్లాడుతున్నప్పుడు ప్రభుత్వంచూస్తూ ఊరుకోదు" అని ప్రధానమంత్రి హెచ్చరించారు.

ఇటీవల అమలు జరుపబడిన అర్డినెన్సును ఉదహరించి, అది సమర్థంగా పనిచేయనట్లు బుజువయ్యేసమయంలో పరిపాలనపరమైన చర్యలు అవుతుందన్నారు.

సిరియా రాజకీయ ఖైదీల విడుదల

డమాస్కస్, నవంబర్ 15: దేశద్రోహం మొదలైన నేరాలకు శిక్ష విధించబడినవారు అప్పట్లోనే రాజకీయ ఖైదీలందరినట్లు కనికరం చూపుతూ సిరియా అధ్యక్షుడు నుండి ఉత్తరువులు జారీచేయబడ్డాయి.

1956లో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించారన్న కారణంపై శిక్ష విధించబడినవారు నలుగురు విడుదల తెచ్చుకున్నారు.

బ్రిటన్‌లో నెహ్రూ స్మారక చిహ్నం

మౌంట్‌బాటెన్ విజ్ఞప్తి

బొంబాయి, నవం 15: స్వర్గీయ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ స్మారక చిహ్నంఏర్పాటు చేసేందుకు 1 లక్షపౌనాలతో ఒకనిధి నెలకొల్పడానికి లార్డ్ మౌంట్‌బాటన్ నేడు బ్రిటన్‌లో ఒక ఉద్యమం ప్రారంభించారు.

ఆయన ఈ సందర్భంలో ఒకవిజ్ఞప్తి చేశారనీ, ఆ విజ్ఞప్తి, బ్రిటిష్ పత్రికలు ప్రచురించిన బులెటిన్‌లో కలదనీ బ్రిటిష్ సమాచార శాఖ విడుదలచేసిన ఒకప్రకటిత ప్రకటన తెలుపుతోంది.

లార్డ్ మౌంట్‌బాటన్ తమ లేఖలో ఇలా పేర్కొన్నారు: భారత ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్‌నెహ్రూ స్మారకచిహ్నం ఈదేశంలో ఏర్పాటు చేసేందుకు చర్యతీసుకోవాలన్న భావం భారతదేశం చిట్టచివరి రాజప్రతినిధిగా పనిచేసిన నాకు, ఆయన 75 జన్మదినోత్సవ సందర్భంగా కలిగింది.

"నేను ఎరుగున్నంతవరకూ ఆయనకు (నెహ్రూకు) పిచ్చిలేక అసత్యము అయిన భావాలు ఎన్నడూ లేవు. భారతదేశం స్వాతంత్ర్యంకోసం ఆయన పోరాటం జరిపినకాలంలో బ్రిటిష్ వారు ఆయనను జైలులో ఉంచినప్పటికీ, తమ జీవిత కృషి ఫలప్రదమైనప్పుడు ఆయన వెనుకటి శత్రుత్వాలను అధిగమించ గలిగినంత గొప్ప వారయ్యారు."

ఈ నిధిసేకరణకు బ్రిటన్‌లో పలువురు ప్రముఖులు ఒక సంఘంగా ఏర్పడి తమతో సహకరిస్తున్నారనీ, నెహ్రూ స్మృతిని నిల్పుకునేందుకు కేంబ్రిడ్జిలో ఏటా ఒక స్మారకోపన్యాసం ఏర్పాటుచేయటం, భారతీయ విద్యార్థులకు ఆరు విద్యార్థివేతనాలు ఇవ్వటం ఉత్తమమైన మార్గమని ఈ సంఘం భావించిందనీ లార్డ్ మౌంట్‌బాటన్ తెల్పారు.

"రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఇటీవల లండన్ వచ్చినప్పుడు ఆయనతో ఈ విషయం సంప్రదించాను. ఇంతకుమునుపు వనిచేసిన బ్రిటిష్ ప్రభుత్వంనుంచి, ప్రస్తుత ప్రభుత్వం నుంచి అనుమతిపొందాను. భారతదేశంతో సన్నిహిత సంబంధాలుఉండి, నాతో పాటు ఈ సంఘంలో పనిచేస్తున్న ఈ దేశంలోని పలువురు ప్రముఖులకు నా కృతజ్ఞత తెల్పుకుంటున్నాను."

నెపోలియన్ మృతి హత్య ఫలితమే

బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధన ఫలితం

లండన్, నవంబరు 15: నెపోలియన్ హత్య గావించబడ్డాడనడానికి ఆధారం లభించిందని బ్రిటిష్ శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నట్లు సన్‌డే టెలిగ్రాఫ్‌పత్రిక నేడు ప్రకటించింది.

ఆ చక్రవర్తి శిరోజాంపై హార్‌వెల్‌లోని అణుశక్తి పరిశోధన సంస్థలో జరిగిన పరీక్షల వల్ల, పెయింట్ హేలినాద్వీపంలో వలస ఉన్నప్పుడు ఆయనకు విషప్రయోగం జరిగినట్లు తేలింది.

మరికొన్ని పరీక్షల నిమిత్తం పారిస్‌లోని ఇన్‌వాలిడ్స్‌లోగల సమాధినుంచి ఆయన అస్థిపంజరాన్ని బయటకు తీయవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వాన్ని ఇప్పుడు కోరాలనుకుంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం, దాని కిరాయివాతావరణం నన్ను హత్యచేశారనినెపోలియన్ 1821లో తాను వ్రాసిన విలునామాలో పేర్కొన్నారు.

చైనా అణ్వస్త్ర పరీక్షవల్ల ఉత్పన్నమైన సమస్య

న్యూఢిల్లీ, నవంబర్ 14: చైనీయులు అణ్వస్త్ర పాటవపరీక్ష జరపటంవల్ల ఉత్పన్నమైన సమస్యనుగూర్చి "ప్రశాంతంగా, జాగ్రత్తగా, ప్రతి వాస్తవిక అంశాన్ని దృష్టిలో ఉంచుకుని" ఆలోచించవలసి ఉంటుందని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

సోమవారంనాడు ప్రారంభంకానున్న పార్లమెంటు శీతాకాలం సమావేశానికి ముందుగా ఏర్పాటైన పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షతవహిస్తూ ప్రధానమంత్రి ఈ సూచన చేశారు.

శ్రీ శాస్త్రి తమ ప్రసంగంలో ఇటీవల విదేశీ వ్యవహారాలలో కలిగిన ప్రధాన పరిణామాలను—కైరోలో జరిగిన విలుంధరరాజ్యాల మహాసభ, పారస్త్యత్వంలేని ప్రజలవిషయమై భారత—సింహళ దేశాలమధ్య కుదిరిన ఒప్పందం సోవియట్ యూనియన్ ప్రభుత్వంలో కలిగిన మార్పులు—ఆహారంపై దేశంలో ఎదుర్కోవలసివస్తున్న సమస్యలను ప్రస్తావించారు.

విలుంధరరాజ్యాల మహాసభ గూర్చి మాట్లాడుతూ, భారతదేశం ఆ అవకాశాన్ని చైనా వ్యతిరేక ప్రచారానికి వినియోగించుకున్నదంటూ చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై చేసిన ఆరోపణను శ్రీ శాస్త్రి ఖండించారు. ఇది తప్పుడు ఆరోపణ అనికూడా ఆయన అన్నారు.

ఈ విషయమై ఇతరదేశాల తోడ్పాటు యాచించడానికి భారతదేశం కైరో మహాసభకు వెళ్ళలేదనీ, అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో మినహా మరెవ్వరితోనూ తాము దీనినిగూర్చి చర్చించలేదనీ, ఇతరదేశాలు ఈ సమస్యపై భారతదేశం అభిప్రాయాలను అంచనావేసుకున్నాయనీ ప్రధానమంత్రి చెప్పారు.

చైనా అణ్వస్త్రపాటవపరీక్ష జరుపవచ్చునని తాము ఆ మహాసభకు హెచ్చరికచేశామని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. సమితిలో చైనాప్రవేశం సమస్యవస్తే భారతదేశం ఆ ప్రతిపాదనను బలపరచగలదని స్పష్టంచేశామనికూడా ఆయన తెల్పారు. "మనకు ద్వేషంలేదు. మనది తులనాత్మకమైన వైఖరి." అని వివరించారు.

చైనీయుల అణ్వస్త్ర పాటవపరీక్షవల్ల ఉత్పన్నమైన సమస్యను "ప్రశాంతంగా, జాగ్రత్తగా, ప్రతివాస్తవిక అంశాన్ని పరిగణలోకి తీసుకుని" ఆలోచించవలసి ఉంటుందన్నారు.

ప్రస్తుతానికి తాము ఈ విషయమై అంతగా చెప్పదలుచుకోలేదని, గొప్ప చరిత్ర కలిగి కొన్ని సద్గుణాలను విశ్వసించే కాంగ్రెసు పార్టీ మరొకప్పుడు దీనినిగూర్చి చర్చించవచ్చునని ఆయన విశదంచేశారు.

సోవియట్ యూనియన్‌తో మన సంబంధాలను ప్రస్తావించి, భారతదేశం ఎట్టి తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదనీ, ఇకముందుకూడా భారతదేశానికి అండగా నిలువగలమనీ, సోవియట్ మాతృ వాయుకులు హామీ ఇచ్చారని శ్రీ శాస్త్రి చెప్పారు. సోవియట్ యూనియన్‌పట్ల భారతదేశం వైఖరిలోకూడా ఎలాంటిమార్పు ఉండదని తెల్పారు.

దేశంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి, ఆహారం, అర్థికాభివృద్ధి, పారిశ్రామిక ఉత్పత్తి అన్న అంశాలు ప్రధాన ప్రణాళిక విషయంలో సంపూర్ణమైన శ్రద్ధ" వహించటం అవసరమన్నారు.

గుంటూరు సమావేశం సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ అంటే "బ్రహ్మాండమైన" ఉత్సాహం వ్యక్తం చేశారనీ, ఈ ఉత్సాహాన్ని, నిధ్యాన్ని వినియోగించుకోగలిగితే ఎంతైనా మేలు జరుగుతుందనీ శ్రీ శాస్త్రి చెప్పారు.

పారస్త్యత్వంలేని ప్రజల విషయమై భారత—సింహళ దేశాలమధ్య కుదిరిన ఒప్పందాన్ని ప్రస్తావించి, ఈ సమస్యపై జరిగిన చర్చలను ఎప్పటికప్పుడు తెల్పుతూ వచ్చామనీ, విదేశీ వ్యవహారశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ మధ్యదాను ముఖ్యమంత్రితో ఈ సమస్యను చర్చించారనీ ప్రధానమంత్రి చెప్పారు.

భారత—సింహళదేశాల ఒప్పందంపై శ్రీ రాజగోపాలాచారి చేసిన విమర్శను ప్రస్తావించి, రాజాజీ సూచించినట్లుగా ఈ సమస్యను సమితికి నివేదిస్తే భారతదేశం ఇబ్బంది పాలుకావలసి వస్తుందన్నారు.

కైరో మహాసభగూర్చి మాట్లాడుతూ, భారతదేశం ఆ మహాసభలో మంచిపేరు తెచ్చుకున్నదన్నారు. అధికార, అనధికార బృందాలు రెండూకూడా బాగా పని చేశాయని తెల్పారు.

ఇండొనీసియా వైఖరి మిగతారాజ్యాల వైఖరికంటే భిన్నంగా ఉన్నదనీ, ఒక విధంగా చూస్తే అధ్యక్షుడు శ్రీ సుకర్నో శాంతియుత సహజీవనాన్ని, విలుంధ విధానాన్ని పరోక్షంగా విమర్శించినట్లు భావించ వచ్చునన్నారు.

భారతదేశం సందర్శించ వలసిందిగా అధ్యక్షుడు శ్రీ సుకర్నోను ఆహ్వానించామనీ, కన్యాకుమారి అగ్రాన్ని సందర్శించాలన్న అభిలాష ఆయన వ్యక్తం చేశారనీ కూడా శ్రీ శాస్త్రి చెప్పారు.

శ్రీ నాసర్, అధ్యక్షుడు శ్రీ టిటో, లదితరులు కలిసి, ఇండొనీసియా మలేసియాల మధ్య కల వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని తాము శ్రీ నాసర్‌కు సూచించామని కూడా శ్రీ శాస్త్రి తెల్పారు. "ఆసియా ఖండవాసులు, తమలో తాము తగాదా పడరాదన్నదే నాకోరిక" అని కూడా ఆయన అన్నారు.

ఎ. ఐ. సి. సి. నిర్ణయం: "ప్రావ్దా" ప్రశంస

మాస్కో, నవంబరు 14: భారతదేశం అణ్వస్త్రాలు తయారుచేయాలన్న మూర్ఖపు నిర్ణయాన్ని అఖిలభారత కాంగ్రెసుసంఘం చేసిన నిర్ణయాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక "ప్రావ్దా" ప్రశంసించింది.

శాంతియుత సహజీవన విధానాన్ని ఎ. ఐ. సి. సి. గుంటూరు సమావేశం ఆమోదించటం "విలుంధవిధానంనుంచి, స్వతంత్రమైన అభివృద్ధి దృష్టినుంచి భారతదేశాన్ని తప్పించేందుకు ప్రయత్నించటం" మరియు "సంపాదకుని కూడా అవగాహన వాస్తవాలు" మరియు "అధిరకపక్షాన్ని" "గూర్చి అత్రిక ఢిల్లీ విల్లేఖరి ఒక వ్యాసంలో పొగడ్తకిచేశాడు.

రష్యాలో చైనావారికి దాదాపు శృంగభంగం

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభకు రష్యా మద్దతు

మాస్కో, నవంబరు 15 :

రష్యానుంచి చైనానాయకులు బయలుదేరిపోయిన 24 గంటలలోగా రష్యానాయకులు కమ్యూనిస్టుపార్టీల అంతర్జాతీయ సమావేశాన్ని సమర్థించారు. అయితే ఈ సమావేశం జరగడానికి చైనానాయకులను వీరు ఒప్పించగల్గిందీ, లేనిదీమాత్రం తెలియరావడంలేదు.

రష్యా—చైనా మధ్య ఏర్పడిన సిద్ధాంత వివాదా ఇతర అభిప్రాయ భేదాలను చర్చించడానికిగాను ఈ సభ జరపాలని అనుకున్నారు. ఇది జరగడానికి రష్యా మద్దతు, అర్జెంటీనా కమ్యూనిస్టు నాయకులమధ్య. సోవియట్ కమ్యూనిస్టు నాయకులమధ్య జరిగిన సమావేశంలో అభివ్యక్తం చేయబడినట్లు టాస్ ప్రకటన తెల్పుతున్నది. ఈ సమావేశం నిన్న జరిగింది. ఈ సమావేశంలో ఈఉభయపక్షాల నాయకులు, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల మహాసభకు ప్రయత్నాలు వరుగుతూ వుండవలసిందేనని ఆ మౌదం కుదుర్చుకున్నారు.

అర్జెంటీనా కమ్యూనిస్టులు సోవియట్ అగ్రనాయకులైన శ్రీ సుస్లోవ్‌తోను, శ్రీ బోరిస్ పొనొమెరెవ్‌తోను మంతనాలు సాగించారు. ఇటీవల చైనానాయకులతో జరిగిన మంతనాలలో శ్రీ పొనొమెరెవ్ పాల్గొనివున్నారు.

రష్యాలో జరిగిన బోల్షివిక్ విప్లవదినోత్సవాలలో పాల్గొనడంకోసం అన్న పేరుతో చైనానాయకులు గత శనివారంనాడు ఇచ్చటకు వచ్చినప్పుడు ఈవారం ప్రారంభంలో వారు రష్యా నాయకులతో తీవ్రమైన చర్చలు కొనసాగించినప్పుడు విషయం పాఠకులకు విదితమైన విషయమే.

శ్రీ చౌఎన్‌లై రష్యాకు వచ్చినప్పుడు, ఒక "శ్రీముఖాన్ని" చేత్తోపుచ్చుకు వచ్చారని, స్టాలిన్‌ను పునరుద్ధరించడం, శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని వదలాలని రష్యాను కోరారని పరిశీలకులు చెబుతున్నారు. రష్యా సిద్ధాంత రూపమైన వాగ్వివాదాన్ని చైనా మానడానికి శ్రీ చౌ ఇదిఒక షరతుగా పెట్టినట్లుగూడా తెలియవస్తున్నది.

గోముల్కా వాకవుట్

మాస్కోలో చైనా నాయకులున్న సందర్భంలో రష్యానాయకులు వారికి ఆతిథ్య మర్యాదలు నడిపినా, అనేక విషయాలలో మాత్రం గట్టి పద్దుదలలో వ్యవహరించారని, కాని చైనా నాయకుల వైఖరిని పోలెండు నాయకుడు శ్రీ గోముల్కా భరించలేకముందుగానే తొందరగా వెళ్లిపోయారని తెలియవస్తున్నది.

సోవియట్ రష్యా, ఇతర సోషలిస్టురాజ్యాలు తమ నిజ దేశాంగ విధానం లోని ప్రధానసిద్ధాంతాన్ని పూర్తిపెట్టవలసిందిగా చైనాప్రధాని కోరడంలోవున్న అహంకార అహంభావాలను శ్రీ గోముల్కా సహించలేకపోయినారని, చైనా ప్రధాని సహనం అయన్ను దిగ్భ్రాంతుణ్ణి చేసిందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

చైనా రష్యా విధానాలలో అభిప్రాయభేదాలు సమసిపోలేదని, అని పూర్వం ఎట్టావున్నాయో ఇప్పుడు అట్టావేవున్నాయని, ఈ అంతరాలను తొలగిపెట్టుకొనడం ఇప్పుడప్పుడే వీరికి సాధ్యం కాకపోవచ్చునని సోవియట్ రాజకీయ అభిజ్ఞులైన నిపుణులు శ్రీ చౌఎన్‌లై ఇంకా మాస్కోలోవున్న సందర్భంలోనే విశదంచేస్తూ వచ్చారు

అంతేగాక చైనా వైఖరిలో మార్పువస్తేనే కాని, రష్యాకు, చైనాను సయోధ్యకుదరడం సాధ్యం కాకపోవచ్చునని, శ్రీ కృశ్చేవ్ తొలగింపబడిన అనంతరం. క్రెమ్లిన్‌ను ఆడించగలమని చైనానాయకులు భావించివుంటే, ఆభావం పూర్తిగా ఇప్పుడు దెబ్బతినిపోయిందని, రష్యా నూతన నాయకులు చైనా నాయకులతో చాలా గట్టిగా వ్యవహరించారనికూడా పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం భవితవ్యంపై సోవియట్ నాయకులతో వారం రోజులు "దాపరికం లేకుండా" చర్చలు జరపినమీదట చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై, చైనాప్రభుత్వం, కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గాలు గతరాత్రి యచ్చటనుంచి ఈ 14 న విమానంలో పెకింగ్‌కు తిరిగి బయలుదేరి వెళ్ళారు.

చైనానాయకులు యిచ్చటనుంచి బయలుదేరడానికి మూడుగంటలముందు వెలువడిన ప్రకటనలో మరొక సమావేశ ప్రసక్తేలేదు. వారిక్షేమ పూర్తిగా విలువపెట్టనదని చెప్పడానికి మాత్రం పాశ్చాత్య ప్రముఖ పరిశీలకులు సందేహిస్తున్నారు.

చైనావారు యిచ్చటకు వచ్చినప్పటినుంచి రక్షణ జాగ్రత్తలు, రహస్య రక్షణ కార్యక్రమాలు తీసుకొన్నారు. చౌ వెళ్లేటప్పుడు కూడా ఈ కట్టుదిట్టాలు ఉన్నవి. పాశ్చాత్య విలేఖరులను విమానాశ్రయానికి రానివ్వలేదు. కొద్దిగా మంచుపడుతుండగా విమానంలో చౌ ప్రభృతులు వెళ్ళిపోతూవుంటే 500 గజాల దూరంనుంచి నారు చూశారు.

ఒకనెలక్రితం కృశ్చేవ్ పదచ్యుతుడైనప్పటి నుంచి, విదేశ కమ్యూనిస్టు ప్రతినిధివర్గాలు వస్తూవుంటే పాశ్చాత్య విలేఖరులు విమానాశ్రయానికి రాకుండా సోవియట్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొన్నారు.

కౌగిలింతలులేని వీడ్కోలు

విమానాశ్రయంలో చౌ బృందానికివీడ్కోలు యిచ్చినవారితో సోవియట్ ప్రధాని శ్రీ బ్రెజ్నేవ్ కౌగిలించుకోలేదు.

సోవియట్ చైనా నాయకుల మధ్య కౌగిలింతలుగాని, ప్రసంగాలు కాని లేవని తెలియవచ్చింది.

విమానం వెళ్ళముందుమాత్రం కోసిగిన్, బ్రెజ్నేవ్ చౌతో కరచాలనం చేసుకొన్నారు.

మాస్కోలో చైనా నాయకులకు బహిరంగ ప్రసంగాలుచేసే అవకాశమే యివ్వలేదు. ఇతర దేశాల కమ్యూనిస్టు ప్రతినిధివర్గాలతో ఇష్టాగోష్ఠి జరిపే అవకాశంకూడా బహు తక్కువగా యిచ్చారు.

కృశ్చేవ్ పతనం వెంటనే చౌ మాస్కో రావడం రష్యనులతో సంబంధాలను అభిలషిస్తున్నామని, దూషణకు స్వస్తి చెప్పాలని వాంఛిస్తున్నామని తెలియజెప్పడమేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

డిసెంబర్ 15 వ తేదీన జరగవలసిన 26 కమ్యూనిస్టుపార్టీల ప్రాతినిధిక సమావేశం తేదీ నిర్ణయం లేకుండా వాయిదావేయడానికి చౌ ఎన్‌లై, రష్యానాయకులు అంగీకరించినట్లు, విశ్వసనీయ సోవియట్‌వర్గం ద్వారా తెలియవచ్చింది.

1965 ఆరంభంలో పెకింగ్‌లో సోవియట్ చైనా కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులమధ్య తిరిగి చర్చలు జరుగ గలవని తెలుస్తున్నది.

చౌ, బ్రెజ్నేవ్, కోసిగిన్, మికోయాన్‌మొదలైనవారు పాల్గొన్న ద్విపక్ష చర్చలలో కృశ్చేవ్ తొలగింపువల్ల చైనా—రష్యాల మధ్య ఏర్పడిన సుహృద్భావ వాతావరణంలో సమాధానాలను తరచి చూడడానికి ప్రయత్నం జరిగినట్లు తెలుస్తున్నది. నిన్న వెలువడిన అధికార ప్రకటనలో మాత్రం చర్చల ఫలితాలు పరిణామాల ప్రస్తావనలేదు. వాణిజ్య సంబంధాలు సాంకేతిక సహాయము మొదలైన అంశాలు ప్రస్తావనకూడాలేదు.

చైనా నాయకులతో సంప్రతింపులలో రష్యా సిద్ధాంత విషయమై ఏమీ దిగిరాదని "ప్రావ్దా" నిన్న విడేశంగ విధానంపై వ్రాసిన సంపాదకీయం ధోరణి చూడగా విదితమౌతున్నది. రష్యా స్నేహ సద్భావాలను అభిలషించే దేశాల జాబితాలో భారత్‌ను కూడా ఉదహరించింది.

అమెరికావంటి ప్రధాన పెట్టుబడిదారు రాజ్యాలతో సత్సంబంధాల వృద్ధి రష్యా ఆశయమని పునరుద్ఘాటించింది కూడా.

అణ్వస్త్ర పాటవ పరీక్ష పరిమిత నిషేధానికి సమర్థన పెట్టుబడిదారు రాజ్యాలతో శాంతియుత సహజీవనం, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం మాస్కో విధానమని విశదపరచింది

చైనా, రష్యా నాయకుల మధ్య చర్చలు జరిగినట్లు నవచైనా వార్తాసంస్థ కూడ ప్రకటించింది కాని చర్చల ధోరణిపై ఎటువంటి వ్యాఖ్యా చెయ్యలేదు.

డాంగే నాయకత్వం రష్యానాయకుల ప్రయత్నం

బెర్లిన్, నవంబరు 15: భారత కమ్యూనిస్టు పార్టీలోని మాస్కో అనుకూల వర్గం, పెకింగ్ అనుకూల వర్గాన్ని సమైక్య పరిచే ప్రయత్నంలో రష్యా నూతన నాయకులు భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుని హోదాలో శ్రీ డాంగే సహాయాన్ని పొందటానికి చూస్తున్నట్టు తూర్పు యూరోపియన్ రాజ్యాల దౌత్య వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

శ్రీ డాంగే తిరిగి భారత కమ్యూనిస్టు నాయకునిగా ఏర్పాటుకానాలని రష్యా కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నదని ఇంతకుముందే శ్రీ డాంగేకు స్వయంగా తెలియచేయబడిందని ఈ వర్గాలవారు అంటున్నారు.

శ్రీ డాంగేకు తిరిగి నాయకత్వాని అప్పగించాలనే ఉద్యమంలో ముఖ్యుడు శ్రీ మైకేల్ సుస్లోవ్ అని తెలుస్తున్నది. (సుఫన్.)

హైదరాబాద్ కార్పొరేషన్ రాబడి

1964_65లో రు225 లక్షలు

హైదరాబాద్,నవంబరు15: 1964-65 ఆర్థిక సంవత్సరములో విలీన హైదరాబాద్ నగర కార్పొరేషన్ బడ్జెట్ రు 225 లక్షలు వుండగలదని కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ వెల్లడించారు.

నిన్న లింగంపల్లిలో సామూదాయక భవనమును మేయరు శ్రీ శ్యామారావు ప్రారంభించిన సందర్భములో జరిగిన సభలో ప్రసంగిస్తూ కమిషనర్ ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే మొత్తములో రు:25 లక్షలు మాత్రమే కొత్త రోడ్ల నిర్మాణము, మురుగు పారుదల పారిశుద్ధ్యము పార్కుల మొదలైన పౌర సౌకర్యాల నిమిత్తము లభించగలదని ఆయన అన్నారు. అందువలన నగర పాలకసంఘం ఆర్థిక స్థితిమతుకు ఇంకా బాగా అభివృద్ధి చేసినప్పుడే నగర వాసులకు అవసరమైన పదుపాయాలు ఒనగూర్చ వీలు పడుతుందని ఆయన అన్నారు.

పిల్లల రైలు : నేపాల్‌కు భారత్ కానుక

భాట్మాండు, నవంబరు 15 :

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా, భారతదేశం నేపాలీ బాలబాలికలకు బహూకరించిన రైలులో పలువురు పురుషులు, స్త్రీలు, పిల్లలు ఆనందోత్సాహాలతో సంచరించారు.

ఇక్కడ ఏర్పాటైన ఒక ప్రత్యేకోత్సవంలో, ఈశాన్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. వి. రామనుంచి నేపాల్‌మంత్రి శ్రీ కీర్తి నిధిబిష్టా, యీ బహుమతిని పరిగ్రహించారు.

ఈ రైలుకు ప్రారంభోత్సవం జరిపిన అనంతరం, శ్రీ బిష్టా, రైలు అగ్రభాగంలో ఆసీనులైనారు. వర్తులాకారంలో తయారుచేయబడిన మార్గంపై. రైలు నడిచినప్పుడు అందులోని పిల్లలు,పెద్దలూ అందరూ ఉత్సాహంతో హర్షధ్వానాలు చేశారు.

బ్రిటిష్ సర్వసైన్యాధిపతిగా జనరల్ హాల్ నియామకం

మౌంట్‌బాటన్ తర్వాత

లండన్, నవంబర్ 14 : లార్డ్ మౌంట్‌బాటెన్ పదవీవిరమణ చేసినతరువాత బ్రిటన్ సర్వసైన్యాధ్యక్షుడుగా జనరల్ సర్ రిచర్డ్ హాల్ పనిచేస్తారు. జనరల్ హాల్ ప్రస్తుతం బ్రిటన్ సైనిక సేనాపతి.

ఫీల్డ్ మార్షల్ హోదాతో వచ్చే జూలైలో యీ పదవిలో చేరుతారు. సర్ రిచర్డ్ హాల్, వయస్సు 57 సంవత్సరాలు. సైన్యంలో ప్రశంసనీయంగా పనిచేసినారు. రెండవ ప్రపంచయుద్ధంలో 1944 లో ఇటలీయుద్ధంలో మొదటి ఆర్మర్డ్ డివిజన్‌కు నాయకత్వం వహించినారు. ఆ తరువాత జర్మనీలో యుద్ధంచేసిన అయిదవ దళానికి నాయకత్వం వహించారు.

కాంబర్లీ, స్టాఫ్ కాలేజీ కమాండెంట్‌గా పనిచేసినారు. సైనిక కార్యాలయంలో డైరెక్టరుగా పనిచేసినారు.

చాలా యుద్ధవదవుల తరువాత ఇంపీరియల్ జనరల్ స్టాఫ్ ప్రధానాధిపతిగా 1961 లో నియమితులైనారు. ఈ పదవిని కిందటి ఏప్రిల్‌లో ప్రధాన సేనాపతిగా మార్చినారు.

సోవియట్ సహజీవన విధానంలో మార్పురాదు

ఢిల్లీశాంతి సమావేశంలో జుకోవ్‌వివరణ: నెహ్రూకు జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 14: విబంధవిధానము, శాంతియుత సహజీవనాలవల్ల రష్యా విధానంలో ఇప్పుడప్పుడే చెప్పుకోదగిన మార్పుఏమీ వచ్చేఎత్తు కనిపించటంలేదు.

ఢిల్లీలో ప్రారంభమైన అంతర్జాతీయ శాంతిసహకార మహాసభలో రష్యా ప్రతినిధి శ్రీ ఇ. ఎం. ఝుకోవ్ అభివ్యక్తంచేసిన అభిప్రాయాలనుబట్టి విదితమవుతున్నది. ఈ సమావేశం స్వర్గీయ నెహ్రూ

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 16: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	85/88
2. పచ్చి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	48/55
4. పసుపు	165/185
5. కందులు:	98/100
6. ఎర్రకందులు (చిన్నవి)	87/98
7. పెసలు:	80/82
8. మినుములు	58/66
9. అలంకలు	
10. శనగలు	110/114
11. ఉలవలు	56/60
12. బెలము	55/80
13. మిర్చి	165/240
14. చింతపండు	85/110
15. ఉల్లిగడ్డ	33/41
16. గోధుమలు	140/150
17. ఎర్రగోధుమలు	
18. మక్క గోధుమలు	
19. కుసుమలు	77/78
20. నువ్వులు:	115/150
21. ఇలాతి పలుకు: చిన్నది	85/94
22. ఇలాతి పప్పు: పెద్ది	125/155
23. ఆముదాలు:	80/82
24. పత్తి గింజలు	38/46
25. మంచినూనె	22.00
26. పెద్ద కందిపప్పు	130.00
27. చిన్న కందిపప్పు	125.00
28. మినపప్పు:	81.50/86
29. పెసరపప్పు	100.00
30. శనగపప్పు:	
31. సిరిశనగపప్పు	120/125
32. లంక పప్పు	
33. ధనియాలు	240/290
34. ఇలాతికాయ.	70/80

వెండి మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 16: నమ్మద్రాల అప్పులుగారి చంద్రయ్య వెండి బంగారం కర కులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 253—00
2. వెండి 10 గ్రాములు రు. 2—60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, నవంబర్ 16

వెండి కిలోగ్రాం	రు. 264.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.67

వేరుశనగ నూనె

మద్రాసు: గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు. 215-00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాం

బోల్డు	
సుపీరియర్	
కోకైనాడ	రు. 90.00

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరునెల్వేలి	రు. 202.00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్రిచ్ యం. యస్.	రు. 50.50
ఆరోవ	రు. 49.50
రాజా	రు. 50.00

వేరుశెనగ పిండి

(—)72కిలోగ్రాముల బస్తా రు. 31.00

పరిపాలనా సంస్కరణలు

ప్రత్యేక సంఘ సమావేశం ప్రారంభం

హైదరాబాదు, నవంబరు 16: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన పరిపాలనా సంస్కరణలసంఘం నేడు ఇక్కడ సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశం రేపు కూడా జరుగుతుంది.

నేటి సమావేశానికి సంఘ అధ్యక్షుడు రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతవహించారు. సంఘసభ్యులు శ్రీయుతులు పి. సుందరయ్య, తెన్నేటి విశ్వనాథం, వి. బి. రాజు, గులామ్‌హైదర్, వి. బి. రాజుకూడా హాజరయ్యారు.

ఈసంఘం నేడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్లు శ్రీయుతులు రంగనాథస్వామి (డా:) నూర్యనారాయణ (కాలువలు) గారలతోనూ, శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎం. ఎ. రహమాన్‌తోనూ గోష్ఠి జరిపింది.

మధ్యాహ్నం ఈ సంఘం, రవాణాదారులు, ప్రజారోగ్యశాఖల చీఫ్ ఇంజినీర్లను కలుసుకుంటుంది.

ఈ సంస్థల పరిపాలనా సమస్యలను సంఘం అవగాహన చేసుకున్నట్లు తెలుస్తోంది. మరికొంతమందికి అధికారులతోనూ, తదితరులతోనూ గోష్ఠి జరిపేందుకు సంఘం రేపు మళ్లీ సమావేశమవుతుంది.

నైజీరియా విద్యార్థుల గోష్ఠి

న్యూఢిల్లీ, నవంబరు 14: అంతర్విశ్వవిద్యాలయాల తొమ్మిదవ యువజనోత్సవం ప్రారంభదినాన నైజీరియనుగూర్చి ఏర్పాటైన గోష్ఠిలో 20 విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేపాల్‌లో భారతదేశం రాయబారిగా వియుక్తులైన శ్రీ శ్రీనివాసరాయణ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

నైజీరియా నైజీరియా జీవనానికి, ఆయనచేసిన కృషికి సంబంధించిన వివిధ అంశాలనుగూర్చి చర్చ జరిగింది.

జలంధర్ వద్ద హాకీ, క్రికెట్ బంతులను చేతితో తయారు చేస్తున్నారు.

క్రీడారంగం

భారత పోలీస్ క్రీడల్లో ఆంధ్రకు ప్రథమస్థానం

అయిదు ఛాంపియన్‌షిప్ ట్రాఫీలు, పదమూడు పతకాలు కైవసం: ఎమ్. నారాయణరెడ్డి ప్రతిభ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16: భోపాల్ వద్ద ముగిసిన పదకొండవ అఖిలభారత పోలీస్‌క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ అయిదు ఛాంపియన్‌షిప్ ట్రాఫీలను, 13 పతకాలను గెల్చుకొని ప్రథమస్థానాన్ని సాధించింది.

'దర్యాప్తులో శాస్త్రీయ సాధనాలకు' ఉద్దేశించబడిన షీల్డును గూడా ఆంధ్రప్రదేశ్ పోలీస్ దళమే కైవసం చేసుకున్నది.

పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎమ్. నారాయణరెడ్డి, అత్యుత్తమంగా రివాల్వర్ కాల్చినవారికి ఉద్దేశించబడిన పతకాన్ని గెల్చుకున్నారు. వీరీ పతకాన్ని సాధించటం వరుసగా యిది రెండవసారి.

దేశంలోని 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి దాదాపు 800 మంది యీ పోటీలలో పాల్గొన్నారు. ఆంధ్రనుంచి 48 మంది హాజరైనారు.

ఆర్. సుబ్రహ్మణ్యం నాయకత్వంలోని మొదటి జట్టు, ప్రథమ, ద్వితీయ బహుమతులను గెల్చుకొని ఛాంపియన్‌షిప్ షీల్డులను సాధించింది. ప్రతి పోటీలోను ఆంధ్ర, ఏదో ఒక బహుమతిని సంపాదించింది.

ఈ పోటీలలోని మరొకవిశేషం ఆంధ్ర జట్టు తమ స్వంత రికార్డులనే అధిగమించింది.

పి. బి. డి. క్రైంబ్రాంచి పోలీస్ సూపరింటెండెంటు ఎం. బి. రెడ్డి నాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ జట్టుకు క్రైంబ్రాంచి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఎస్. వీరనారాయణరెడ్డి కెప్టెన్‌గా వ్యవహరించారు.

సికిందరాబాద్‌కు హార్స్‌ఫీల్డ్‌షీల్డ్

కేంద్ర రైల్వే అంతర మండల అథ్లెటిక్ పోటీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16: ఈ 13, 14 తేదీలలో సికిందరాబాద్‌లోని రైల్వే రిక్రియేషన్ మైదానంవద్ద జరిగిన కేంద్ర రైల్వే అంతరమండలం హార్స్‌ఫీల్డ్ వార్షిక అథ్లెటిక్ పోటీలలో సికిందరాబాద్ డివిజన్ హార్స్‌ఫీల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. సికిందరాబాద్ యీ ఛాంపియన్‌షిప్‌ను గెల్చుకోవటం యిది వరుసగా నాల్గవసారి.

కేంద్ర రైల్వేలకు చెందిన అన్ని డివిజన్లనుంచి దాదాపు 120 మంది అథ్లెట్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. అంతర్జాతీయ కీర్తిగడించిన 'అర్జున' బహుమతి గ్రహీత మిస్ ప్రేమీడి సూజా గూడా యిందులో పాల్గొన్నారు.

కేంద్ర రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎస్. ముఖర్జీ అధ్యక్షత వహించిన బహుమతి ప్రదానసభలో శ్రీమతి ముఖర్జీ బహుమతులు పంచిపెట్టారు.

రైల్వేస్ కుసంతోష్ ట్రాఫీ

గౌహతి, నవంబరు 15: ఇక్కడి నెహ్రూ స్టేడియంవద్ద నిన్న జరిగిన జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రైల్వే జట్టు, బెంగాల్‌ను 2—1 గోలులతో ఓడించి నంతోష్ ట్రాఫీని గెల్చుకున్నది.

విరామ సమయానికి రైల్వేవారు 1—0 గోలులతో ఆధిక్యంలో ఉన్నారు.

రైల్వేజట్టు 1961 లో ఒకసారి యీ ట్రాఫీని గెల్చుకొని ఉన్నారు.

(ప్రథమార్థంలో జావకిరణ్‌ద్వారా రైల్వే జట్టు ముందుకుపోగా, ద్వితీయార్థంలో అరుమైనాయకం, పెనాల్టీద్వారా గోలుకొట్టి బెంగాల్‌ను సమఉజ్జీ చేశారు. రైల్వేజట్టు, గెలువుగోలును వి. ఘోష్‌ద్వారా సాధించింది.

ఈ ట్రాఫీని హైదరాబాద్‌జట్టు 1956, 1957 లో రెండుసార్లు సాధించి ఉంది.

దక్షిణమండలం ఏడు వికెట్ల నష్టానికి 205

హైదరాబాద్, నవంబర్ 15: కేంద్ర మండలంతో నిన్న యిక్కడ ప్రారంభమైన దులీప్ ట్రాఫీ సెమీఫైనల్‌లో నేడు రెండవ రోజు ఆఖరున, దక్షిణమండలం, తన మొదటి ఇన్నింగ్స్‌లో ఏడువికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది.

ఒరిస్సా నాయకులపై ఆరోపణలు

న్యూఢిల్లీ, నవంబరు 16: కేంద్ర దర్యాప్తు విభాగంవారు కొంతమంది ఒరిస్సా నాయకులను గురించి బరిపివున్న వివరణ తాలూకు ప్రాథమికనివేదిక దేశీయాంగమంత్రి శ్రీ నందాకు అందింది.

సి. బి. ఐ. నివేదికలోని కొన్ని అంశాలను గురించి తదు వివరాలను అందజేయవలసిందిగా ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రాను, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజీ పట్నాయక్‌ను కోరినట్లు తెలియవస్తున్నది.

వీరి వివరణలు అందినతరువాతగాని ముందు జరుగవలసిన పనులగురించి ఒక నిర్ణయమంటూ జరుగనని భావించబడుతున్నది.

సి. బి. ఐ. నివేదికలో ఒరిస్సానాయకులమైన కొన్ని అవాకులు: చవాకులు వున్నట్లు తెలియవస్తున్నది.

మదరాసు వార్తలు

కుటుంబపు కార్డులమీద బియ్యం: వర్తకులకు సూచన

మదరాసు, నవంబర్ 16: నగరంలో కుటుంబపుకార్డుల వసీదీ నేడు పూర్తి అయింది. హోం గార్డులు, యింటింటికీవెళ్లి యీ కార్డులు యిచ్చారు. ఈ కార్డులమీద నేటినుంచి బియ్యము, గోధుమలు యిస్తారు. కార్డు ఉన్నవారు తమతమ కార్డులను జోడించిన దుకాణదారులవద్ద వాటిని రిజిస్టరు చేయించుకున్నారు.

నగరంలో బియ్యం చిల్లరగా అమ్మే అధికార పూర్వకమైన దుకాణదారులు, తమ దుకాణం ముందు నల్లబల్లమీద తెల్లని అక్షరాలతో, కుటుంబపు కార్డుల వసీదీ విధానంక్రింద ఆహారధాన్యాల వసీదీకి తన దుకాణం అధికారం పొందినట్లు పేర్కొంటూ, అధికారులు యిచ్చిన సంఖ్యను (ఆధరైజేషన్ నంబరు) లిఖించాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

అలాంటి చిల్లర దుకాణదారులు, తమ దుకాణాలను ఉదయం 7—30 నిముషాలనుంచి 11 గంటలవరకు మధ్యాహ్నం 3—30 నిముషాలనుంచి సాయంత్రం 7 గంటలవరకు తెరచి ఉంచాలి. దుకాణానికి వారంలో పెలవు ఏర్పాటు అయిందీ కార్డుదారులకి ముందుగా తెలియబరచాలి. అధికారులు, తరువాత జారీచేసే ముఖ్యమైన పర్యవదినాల్లో మధ్యాహ్నానంనుంచి అంగడి మూసివేయవచ్చు. ఫలానారోజున మధ్యాహ్నంనుంచి దుకాణం మూసివేయబడుతుందన్న నిషయాన్ని వారంరోజులు ముందుగా, నోటీసు బోర్డులో ప్రకటించడంద్వారా కార్డుదారులకి తెలియబరచాలి.

ఇంకా దుకాణదారులు, దుకాణం ఎన్ని గంటలనుంచి ఎన్నిగంటలవరకు పని చేసేదీ, సూచిస్తూ, కార్డులమీద అమ్మేబియ్యము, తదితర ఆహారధాన్యాల ధరలను ఒక నోటీసు బోర్డుమీద ప్రకటించాలి. ఆయా సరుకులను మాదిరికి చిన్నచిన్న సీసాలలో ప్రదర్శించాలి.

కార్డుమీద సూచించినరోజున వారానికి పంపిణీ చేయవలసిన బియ్యము, తదితర ఆహారధాన్యాలను కార్డులవారికి దుకాణదారుడు సప్లయిచేయాలి. కార్డుమీద సూచించిన రోజుకు ముందు సప్లయి చేయగూడదు. అయితే కార్డుమీద తెలిపిన తేదీకి మరుసటి రోజునమాత్రం సప్లయి చేయవచ్చు. కార్డుమీద సూచించినతేదీ, దుకాణానికి పెలవురోజు అయినప్పుడు ఆ తరువాతవచ్చే ఆదివారంనాడు సప్లయిచేయాలి.

దొంగసారాతో వెళ్తున్న లారీపై పోలీసుల దాడి

5 వేల లీటర్లు స్వాధీనం: ముగ్గురు వ్యక్తుల అరెస్టు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 15: పాతవంతెననుండి ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు వెళ్లే రోడ్డుపై నిన్న పోలీసు కమీషనరు శ్రీ ప్రహ్లాద్‌సింగ్ నాయకత్వంక్రింద ఒకబలమైన పోలీసు దళం, పెద్దమొత్తంలో దొంగసారాను తీసుకుని వెళ్తున్న మోటారుకారును అటకాయించి ఆ సారాను స్వాధీనం చేసుకున్నది.

ఈ దాడిలో నయిఫాబాదు డివిజను అసిస్టెంటు పోలీసు కమీషనరు శ్రీ జి. రామచంద్రరెడ్డి ఇన్‌స్పెక్టర్ పద్మారావుకూడా పాల్గొన్నారు.

5,000 లీటర్ల దొంగసారాతో ఉన్న 40 లారీ ట్యూబులను స్వాధీనం చేసుకున్నారు. లారీలో ఉన్న ఐదుగురిలో ముగ్గురిని వెంటతరిమి పట్టుకున్నారని, అరెస్టయినవారిలో ఒకనివద్ద పెద్ద కత్తి ఉన్నదని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెల్పారు.

ఒకటవ డివిజను అసిస్టెంటు పోలీసు కమీషనరు శ్రీ జనార్దన్ పర్యవేక్షణలో ఇనస్పెక్టర్ శ్రీ కృష్ణారెడ్డి దొంగసారా దుకాణాలపై దాడిచేసి 170 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు.

కరూతిపుర పోలీసులు ఒక జూదగృహంపై దాడిచేసి నలుగురిని అరెస్టుచేశారు. రు 20 లనుకూడా వారు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కిషన్‌బాగ్ సమీపంలో దొంగసారా కాచేచోటుపై దాడిజరిపి 20 కుండలను నాశనంచేశారు. స్వంతదారు పోలీసులను తప్పించుకుని పారిపోయాడని తెలుస్తున్నది.

బొంబాయి, నవంబరు 15: దేశంలో ఆహారకొరతిని ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నవని మహారాష్ట్ర. ఆంధ్ర ముఖ్యమంత్రులు నేడు గొరిగాన్ వద్ద కాంగ్రెసు కార్యకర్తలు శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు. ఆందోళనలు తగవని కాంగ్రెసు సేవకులు వీటిని ధైర్యంగా ఎదుర్కొని ప్రజలలో విశ్వాసత కలిగించాలని కోరారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, నవంబరు 18

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6—30 సుప్రభాతం 6—45 భక్తిరంజని 7—15 సంకీర్తనం 7—30 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్ 7—45 యశోదాబాయి:ఖయాల్ 8—30 వి.బాలసుబ్రహ్మణ్య భాగవతర్.

మ. 11—45 ఉన్నతపాఠశాలలకు(ఉర్దూ) 12—15 బిరళి 12—30 (విజయవాడనుండి రిలే) 1—0 మహిళా సమాజం 1—30 బసవరాజ్ రాజగురు 2—00 కన్నడ శ్రోతలకు 2—20 బిస్మిల్లాఖాన్: శహనాయ్.

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—20 బిరళి 7—15 బిరళి 7—30 చిత్రకదంబం 8—00 (మద్రాస్‌నుండిరిలే) 8—30 యశోదాబాయి:ఖయాల్ 9—45 నాటిక (ఉర్దూ) 10—15 యశోదాబాయి:ఖయాల్ 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6—00 నుండి రాత్రి 9—30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6—30 ఎ బెల 7—45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8—00 ఎ బెల 9—00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11—45 కె. ఆర్. సుబ్బులక్ష్మి నటేశన్ 12-30 ఎ బెల 1—30 వయొలిన్ 1—40 ఎ బెల 2—10 వయొలిన్.

(60.12 మీటర్లు)

సా. 6—00 ఎ బెల 6—20 (గ్రామస్థుల కార్యక్రమం 7—30 ఎ బెల 8—30 కె.ఆర్. సుబ్బులక్ష్మి నటేశన్ 8—55 ఎ బెల 9—15 చెప్పుకోతగ్గవార్తలు 9—30 ఎ బెల 9—45 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 10—30 ఎ బెల 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6—30 శుభోదయం 6—45 (హైదరాబాద్‌నుండి రిలే) 7—15 పతరంగం 7—30 అడ్డాల లక్షతాదేవి 8—15 (హైదరాబాద్‌నుండి రిలే).

మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 (హైదరాబాద్‌నుండి రిలే) 1—30 గానసుధ;

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—20 (గ్రామస్థుల కార్యక్రమము 7—30 సమస్యాపూరణం 7—45 నాటిక (హిందీ) 8—00 (మద్రాస్‌నుండి రిలే) 8—30 ఫిల్మ్‌సంగీతం 8—45 వాద్యబృందము 9-45 లలితసంగీతం: ఎమ్. ఎస్. రామారావు 10-00 ఆడ్డాల లలితాదేవి 10—35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6—45 మంగళగానం 6—50 వేటి కార్యక్రమ వివరణ 6—55 అరుల్‌వాక్కు 7—00 తుదిప్పాడల్‌గళ్ 7—30 ఎం. చంద్రశేఖరన్: వయొలిన్ 8—00 మధురగీతం.

మ. 12—30 మాధ్యమిక పాఠశాలలకు 1—00 (తిరుచ్చినుండి రిలే) 1—30 గానమంజరి 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన 2—00 త. వా. 2—10 ఉన్నతపాఠశాలలకు.

సా. 5—30 దేవకోట్టై ఎస్. వేదవల్లి: వీణ 6—05 ప్రాంతీయ శెయిదిగల్ 6—15 శెయిదికుర్చిగల్ 6—20 గ్రామస్థులకు (తమిళం) 7—15 త. వా. 7—30 శెయిది

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ బెల 7—15 వాద్యగోష్ఠి 7—30 ఎ బెల.

(211.3, 41.90 మీ.)

మ. 12—00 కార్మికుల కార్యక్రమం 12—30 ఎ బెల 1—00 కదంబం 1—40 గీతమంజరి 2—00 మధురగీతం 2—10 ఎ బెల.

(211.3, 60.98 మీ)

సా. 5—30 పాశ్చాత్య సంగీతం 6—05 ఎ బెల 6—20 వాతావరణ సూచన, 6—30 కార్యక్రమ వివరణ (తమిళం) 6—35 దేవకోట్టై ఎస్. వేదవల్లి; వీణ 7—15 చిత్రగానం 7—30 మధురై టి. సేతురామన్ 7—45 ప్రవచనం: రావికొండలరావు 8—00 హాస్పేస్ సాగర్ నాటిక 8—30 ఎ బెల 9—45గ పాశ్చాత్య సంగీతం 10—35 ప్రసార సమాప్తి.

వ్యాపారము

సుఖముగా నిద్రించుటకై పరుపులు, తివాసీలు, దిండ్లు,తలగడలకు ఇండియా సిల్క్ హౌస్‌తో సంప్రదించండి: India Silk House, 192, Mount Road, Madras-2.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

కావలెను

వాల్తేరు, ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంటు లైబ్రేరియన్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము స్కేలు రు. 180-10-350 మరియు రు. 26/— డి.ఏ., రు. 12/— కాంపెన్‌సేటరీ అలవెన్సు ఇవ్వబడును. ఉద్యోగము భాయమైనది. ఎన్నుకోబడిన అభ్యర్థి రెండు సం॥ కాలము ప్రొబేషన్‌లో వుండవలెను.

కావలసిన విద్యార్హతలు: అర్టు లేక సైన్సు గ్రాడ్యుయేట్లుగా, లైబ్రరీ సైన్స్ నందు డిప్లొమా పొందవలెను. గుర్తింపబడిన సైంటిఫిక్ లైబ్రరీలో పనిచేసి అనుభవము గల అభ్యర్థులు ప్రత్యేకముగా గమనింపబడుదురు.

దరఖాస్తులు అభ్యర్థియొక్క స్వదస్తూరీలో వ్రాస్తూ తాను పుట్టిన తేదీ, తన అర్హతలు (విద్య మరియు సాంకేతికమైనవి), లోగడ అనుభవము తెలియవరుస్తూ పెన్షిల్ మానియల్సు వున్నయెడల వాని కాపీలు జతపర్చి రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారికి 18-12-1964 తేదీనగాని లేక అంతకుముందుగ నిలందుచున్నవంపవలెను.

ఇదివరకే సర్వీసులో వున్న అభ్యర్థులు, తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపవలెను. అభ్యర్థులు పిలువబడిన యెడల లమస్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

వాల్తేరు, 10-11-64 } ఎం. వి. రాజగోపాల్, రిజిస్ట్రారు, యూనివర్శిటీ ఆఫీసు.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
కొండకొమర్ల	అనంతపురం
తనకల్లు	"

మేనేజరు, ఆంధ్రజ్యోతిక.

దక్షిణ రైల్వే

వేలం నోటీసు

పనికిమాలినవిగా తొలగింపబడిన భాగములు, రైల్వే కోచిలు అండర్ ఫ్రేములు, వ్యర్థాల వంటివి బహిరంగ వేలంలో 1964 నవంబరు 24వ తేదీ మంగళవారము ఉదయము 9 గంటలకు పట్టాభిరామ్ మిలిటరీ పెట్రోలింగ్‌వద్ద మెసర్స్. చక్రపాణి & కంపెనీ, 6, పల్లతంబి చెట్టి వీధి, హంటర్ రోడ్, మద్రాస్-2 వారి చేత కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, అయనావరం, మద్రాస్-23 వారి ఉత్తర్వుల ప్రకారం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పక్షాన వేలము వేయబడును. వేలము కేటలాగులు అక్షరక్రమంనుండి పొందవచ్చును. ఫోను: 81748.

ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ

కమిషనరు వారి కార్యాలయము, హైదరాబాద్-29.

నోటీసు దరఖాస్తు నెం. M. A. 71/64/C.3 తేది 28-10-64

మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టము, అక్టు 19 ఆఫ్ 1951 లోని సెక్షన్ 29(1) నిబంధనల ప్రకారము నోటీసు.

కడప జిల్లా, జమ్మలమడుగు తాలూకా, జమ్మలమడుగు గ్రామములోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము ట్రస్టీ నదరుదేవాలయముకు చెంది, యీ క్రింద షెడ్యూలులో వివరముగా తెలుపబడిన కడప జిల్లా, జమ్మలమడుగు తాలూకా, కన్నెలూరు గ్రామములో దేవస్థానమునకు చెందిన సర్వే నెం. 330 లో గల యు॥ 8—48 లో యు॥ 6—98 విస్తీర్ణముగల భూమిని చట్టములోని 29(1) సెక్షన్ ప్రకారము బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు ఉత్తర్వులు గోరుచూ, దరఖాస్తు దాఖలు చేసియున్నారు. గాన యీ విషయంలో ఆసక్తి గలవారు తమ సలహాలను మరియు ఆక్షేపణలను ప్రాతమూలకముగా 1-12-64 న గాని అంతకుముందుగా గాని నైజీ కార్యాలయమునకు చేరునట్లుగా పంపవలెను.

షెడ్యూలు

(ఎ) చేయదలచిన వ్యవహారముయొక్క తరహా: చట్టములోని 29(1) సెక్షన్ ప్రకారము బహిరంగ వేలములో దేవస్థానమునకు చెందిన యు॥ 8—48 లో యు॥ 6—98 భూమిని విక్రయించుట.

(బి) నైజీ వ్యవహారమునకు చెందిన ఆస్తులయొక్క సరియైన వివరములు, అనగా సర్వే నెంబర్లు, విస్తీర్ణము వగైరాలున్ను, మునిసిపాలిటీ హద్దులలోగాని, లేక మద్రాసు సిటీ హద్దులలో వున్నయెడల వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరాలు:—

గ్రామము	భూమి తరహా	సర్వే నెం.	విస్తీర్ణము
కన్నెలూరు	మెరక	330	యు॥ 6—98 సెం॥ (యు॥ 8—48 ట్లలో)

(సి) ఈ వ్యవహారమునకు చెందిన భూమినైన భూమి శిస్తు, సెస్సు, క్విట్ రెంట్ వేల అస్తి పన్ను వగైరా.

(డి) నైజీ వ్యవహారం విక్రయమైనచో రాగల సుమారు మొత్తం: రు. 17,000/-

హెచ్. ఆర్. & సి. ఇ. శాఖ, హైదరాబాదు. (ఎ. పి.) } (సం) జి. నారాయణ చెట్టి, కమిషనరు.



దేవీదయాళ్ కేబుల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సోల్ సెల్లింగ్ ఏజెంట్స్:
కేబుల్ మార్కెటింగ్ కంపెనీ, కే రోడ్, బొంబాయి 10
దక్షిణ భారతానికి ఇన్‌టీరియర్ ఏజెంట్స్:
వి క్రాంప్టన్ ఇంజినీరింగ్ కం. (మద్రాస్) లి., 254, హైరోడ్ మద్రాస్ 2

DCI 1264A TEL EVEREST

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press. 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad 42703.